

ల్యాండ్ టైటిలింగ్ పేరుతో గత ప్రభుత్వం కుట్ర చేసింది


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సికింద్రాబాద్‌పై ఆందోళనలకు మద్దతిస్తాం: కిషన్ రెడ్డి


సంపుటి : 03 సంచిక : 332 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, ఆదివారం 18-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ఇదేం ప్రభుత్వం ఇంత దుర్మార్గమా?



- ❖రెడ్‌బుక్ రాజ్యాంగం ఇంకా ఎన్నాళ్లు?
- ❖అంత్యక్రియలకు కుటుంబ సభ్యులనూ అనుమతించరా?
- ❖మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మండిపాటు
- ❖సాల్మన్ బంధువులను కామేపల్లి రంగుల ఫ్యాక్టరీ వద్ద అడ్డుకున్న పోలీసులు

టీడీపీ రౌడీల చేతిలో హత్యకు గురైన వైఎస్సార్‌సీపీ కార్యకర్త మంద సాల్మన్ మృతదేహాన్ని తీసుకొని కుటుంబ సభ్యులు, మిగతా 2లో

ఇది రూ.83,000 కోట్లతో చేపడుతున్న సమీకృత ప్రాజెక్టు అని వెల్లడి

ఇక్కడి గ్రీన్ అమ్మోనియాను జర్మనీ, ఇతర దేశాలకు ఎగుమతి చేయనున్నారు

ప్రపంచ క్లీన్ ఎనర్జీ రంగంలో ఏపీ అగ్రస్థానంలో నిలుస్తుందన్న చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా, నికర హరిత ఇంధన ఎగుమతి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

ఈ దిశగా మరో చరిత్రాత్మక ముందడుగు పడిందని ఆయన ప్రకటించారు.

కాకినాడలో ఏఎం గ్రీన్ సంస్థ ఏర్పాటు చేస్తున్న 1.5 మిలియన్ టన్నుల సామర్థ్యం గల గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు పరికరాల ఏర్పాటు కార్యక్రమం శనివారం ప్రారంభమైందని తెలిపారు.

ఈ చరిత్రాత్మక కార్యక్రమంలో తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నామని ముఖ్యమంత్రి తన ప్రకటనలో పేర్కొన్నారు.

2024 అక్టోబర్‌లో తమ ప్రభుత్వం ప్రారంభించిన సమీకృత క్లీన్ ఎనర్జీ పాలసీ ఫలాలను ఇస్తోందని, ఆనాడు తామిచ్చిన హామీకి అనుగుణంగా ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడం గర్వకారణమైన మైలురాయి అని చంద్రబాబు అభివర్ణించారు.

ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా 10 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 83,000 కోట్లు) సమీకృత పెట్టుబడి వస్తోందని వివరించారు.

### ప్రపంచ క్లీన్ ఎనర్జీలో

# ఏపీకి అగ్రస్థానం

**కాకినాడలో ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు పనులు ప్రారంభం**

**ఏపీని దేశపు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చడమే లక్ష్యమన్న సీఎం**

ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా, నికర హరిత ఇంధన ఎగుమతి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మిగతా 2లో



## కాకినాడ నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తారు




- కాకినాడలో ఉత్పత్తి అయ్యే గ్రీన్ అమ్మోనియాను జర్మనీతో పాటు ఇతర ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి చేస్తారని ఏపీ బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అన్నారు
- క్లీన్ ఎనర్జీ రంగంలో ఏపీ చరిత్ర సృష్టించనుందని ధీమా వ్యక్తం చేశారు
- కాకినాడలో చేపట్టిన గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్ట్ ప్రపంచంలోనే ఈ తరహా తొలి అతిపెద్ద ప్రాజెక్ట్ అన్నారు మిగతా 2లో

## జెలెన్‌స్కీ కీలక నిర్ణయం.. ఉక్రెయిన్‌లో ఎమర్జెన్సీ

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సంచలన నిర్ణయం తీసుకున్నారు.

రష్యాతో యుద్ధం, దేశంలో శీతాకాల పరిస్థితులు తదితర కారణాల రీత్యా దేశంలో ఇంధన రంగంలో ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు తెలిపారు.



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సంచలన నిర్ణయం తీసుకున్నారు. రష్యాతో యుద్ధం, దేశంలో శీతాకాల పరిస్థితులు తదితర కారణాల రీత్యా దేశంలో మిగతా 2లో

## మధ్యవర్తిత్వానికి సిద్ధంగా ఉన్నాం

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రాజుకుంటున్న వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇరాన్, ఇజ్రాయెల్ నేతలతో ఫోన్‌లో మాట్లాడారు. మధ్యవర్తిత్వ ప్రయత్నాలకు సిద్ధంగా ఉన్నామని, సంబంధిత పక్షాలతో నిర్మాణాత్మక చర్చలను ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు.



మాస్కో: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రాజుకుంటున్న వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇరాన్, ఇజ్రాయెల్ నేతలతో ఫోన్‌లో మాట్లాడారు. మధ్యవర్తిత్వ ప్రయత్నాలకు మిగతా 2లో

## తెలంగాణ భవన్‌లో కేటీఆర్, తలసానిని పోలీసులు నిర్బంధించారు



- సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సాధన కోసం బీఆర్ఎస్ ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించి పార్టీ శ్రేణులను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్, తలసాని, ఇతర బీఆర్ఎస్ నేతలను నిర్బంధించారని దాసోజు శ్రవణ్ ఆరోపించారు.
- సికింద్రాబాద్ అస్తిత్వం కాపాడుకునేందుకు బీఆర్ఎస్ శాంతియుత ర్యాలీకి పిలుపునిస్తే రాత్రి నుంచి వందలాది మంది పోలీసులు మోహరించారని అన్నారు.

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సాధన కోసం బీఆర్ఎస్ ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించి పార్టీ శ్రేణులను అరెస్ట్ చేసిన మిగతా 2లో

తెలంగాణకు భారీ విదేశీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కీలక విదేశీ పర్యటనకు సిద్ధమవుతున్నారు.

జనవరి 19వ తేదీన స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కు సీఎం బృందం వెళ్లనుంది.

వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సదస్సులో పాల్గొననుంది.

ఈ పర్యటనలో తెలంగాణ భవిష్యత్ పారిశ్రామిక దిశను నిర్దేశించే కీలక అజెండాలతో ప్రభుత్వం ముందుకు వెళ్లనుంది.

ఈసారి దావోస్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన "నెక్స్ట్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-30"ను ఆవిష్కరించనుంది.

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజాల సమక్షంలో ఈ కొత్త విధానాన్ని ప్రకటించనున్నారు.

లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చడమే ఈ పాలసీ ప్రధాన లక్ష్యం.2030 నాటికి ప్రపంచంలోని టాప్-3 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా తెలంగాణను నిలబెట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ విధానాన్ని రూపొందించింది.

### కొత్త అజెండాతో

# విదేశీ పెట్టుబడులే లక్ష్యం

**ప్రభుత్వ ఉద్యోగం అంటేనే ఓ భావోద్వేగం**

**మోదీని అందుకే కలుస్తున్నా: రేవంత్ రెడ్డి**

**రాష్ట్ర అభివృద్ధి కోసమే మోదీని కలుస్తున్నానన్న రేవంత్ రెడ్డి**

**బాసరలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడి**

**ప్రజలు అండగా ఉంటే రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తాం**



తెలంగాణకు భారీ విదేశీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కీలక విదేశీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. జనవరి 19వ తేదీన స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కు సీఎం బృందం వెళ్లనుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సదస్సులో పాల్గొననుంది. ఈ పర్యటనలో తెలంగాణ భవిష్యత్ మిగతా 2లో

### త్వరలో మున్సిపల్ ఎన్నికలు..

# కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిందే

బీఆర్ఎస్ పార్టీ ముక్కలవడం ఖాయం: రాంచందర్ రావు

మున్సిపల్ ఎన్నికలకు బీజేపీ సిద్ధంగా ఉందన్న రాంచందర్ రావు

ప్రజాల విశ్వాసాన్ని బీఆర్ఎస్ కోల్పోయిందని వ్యాఖ్య


కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల రాజకీయాలకు పరిమితమయిందని విమర్శ

రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు బీజేపీ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు.



రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు బీజేపీ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చూపిన కృషిని ఆయన అభినందించారు. దాదాపు ఐదు వేల సర్పంచ్ స్థానాల్లో పోటీ చేశామని, గతంతో పోలిస్తే బీజేపీ గెలుపు సంఖ్య పెరిగిందని చెప్పారు. మిగతా 2లో

## స్టార్టప్‌లలో నాయకత్వ స్థానానికి ఎదగాలి: మోదీ



- దేశంలో స్టార్టప్ కంపెనీలు, అవి చేసే నవీన ఆవిష్కరణలపై సంపూర్ణ విశ్వాసం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.
- రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా స్టార్టప్ ట్రెండ్స్, టెక్నాలజీలో భారత్ నాయకత్వం వహించాలని ఆకాంక్షించారు.

దేశంలో స్టార్టప్ కంపెనీలు, అవి చేసే నవీన ఆవిష్కరణలపై సంపూర్ణ విశ్వాసం మిగతా 2లో

### వారు స్వేచ్ఛగా జీవించేలా చూడటం

# ప్రభుత్వ బాధ్యత కాదా?

**'రాజకీయ కక్షలతో దాడులు**

గురజాల నియోజకవర్గానికి చెందిన వైసీపీ కార్యకర్త సాల్మన్ హత్యపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఘాటుగా స్పందించారు.

అనారోగ్యంతో ఉన్న భార్యను చూడటానికి సొంత గ్రామానికి వచ్చిన సాల్మన్‌ను ఇనుప రాడ్లతో కొట్టి హత్య చేయడం అమానుషం అన్నారు.



గురజాల నియోజకవర్గానికి చెందిన వైసీపీ కార్యకర్త సాల్మన్ హత్యపై మాజీ సీఎం, మిగతా 2లో

### సాధారణ ఛార్జీలు ఉంచుతూ ఏపీఎస్ఆర్టీసీని

# దేశానికి ఆదర్శంగా నిలబెడతాం

**ఆర్టీసీ కృషికి జాతీయ స్థాయి గుర్తింపు : రవాణా శాఖ మంత్రి**

సాంకేతికతను వినియోగించి ప్రయాణికులకు అత్యుత్తమ సేవలను అందించేందుకు ఏపీఎస్ ఆర్టీసీ చేస్తున్న కృషికి జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.

ఆర్టీసీకి ప్రతిష్టాత్మక గవర్నెన్స్ నౌ-ఆరో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్ అవార్డు వచ్చిన సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు.



సాంకేతికతను వినియోగించి ప్రయాణికులకు అత్యుత్తమ సేవలను అందించేందుకు ఏపీఎస్ ఆర్టీసీ చేస్తున్న కృషికి జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని మిగతా 2లో

అఖండ భూమి

ఆదివారం 18-01-2026

## జెలెన్‌స్కీ కీలక నిర్ణయం.. ఉక్రెయిన్‌లో ఎమర్జెన్సీ

ఇందన రంగంలో ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ?ప్రకటించారు. 2022లో రష్యాతో ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత ఉక్రెయిన్ ఎనర్జీ సెక్టార్ తీవ్రంగా దెబ్బతింది. రష్యా జరిపిన దాడులలో ఉక్రెయిన్ విద్యుత్ ప్లాంట్‌లు పెద్దమ్మెత్తంలో దెబ్బతిన్నాయి. అంతేకాకుండా అత్యధిక శాతం చమురు యుద్ధానికి అవసరం అవడంతో ఆదేశంలో తీవ్ర విద్యుత్ కొరత ఏర్పడింది. దీంతో శీతాకాలంలో ఆ దేశంలో పెద్ద ఎత్తున కరెంట్ కోతలతో పాటు నీటి సరఫరాలకు అంతరాయం తదితరమైనవి ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక నిర్ణయం తీసుకున్నారు.దేశంలో ఇందన ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు ప్రకటించారు. దేశంలో నెలకొన్న ఎమర్జెన్సీ పరిస్థితులను పరిష్కరించడానికి, సరఫరా అంతరాయాలను పరిష్కరించడానికి ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆ కార్యాలయం 24 గంటలూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు అత్యంత కీలకమైన సేవలను తిరిగి పునరుద్ధరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జెలెన్‌స్కీ ఆదేశించారు.

## మధ్యవర్తిత్వానికి సిద్ధంగా ఉన్నాం

సిద్ధంగా ఉన్నామని, సంబంధిత పక్షాలతో నిర్మాణాత్మక చర్చలను ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూతో మాట్లాడిన పుతిన్.. ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, పశ్చిమాసియాలో పరిస్థితులపై చర్చించారని రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ తెలిపింది. ప్రాంతీయ స్థిరత్వం, భద్రత కోసం రాజకీయ, దౌత్యపరమైన ప్రయత్నాలకు సానుకూలంగా ఉన్నామని చెప్పారు. అన్ని స్థాయిల్లో సంబంధాలను కొనసాగించేందుకు ఇరువురు నేతలు అంగీకరించారని క్రెమిన్ వెల్లడించింది. అదేవిధంగా, ఆర్థిక సమస్యల కారణంగా కొనసాగుతున్న నిరసనలను చల్లార్చి, దేశంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఫోన్‌లో పుతిన్‌కు వివరించారని కూడా తెలిపింది. ఐరాసతోపాటు ఇతర ప్రపంచ వేదికలపై ఇరాన్ వైఖరికి మద్దతు తెలిపేందుకు అంగీకరించిన రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు పెజెష్కియాన్ ధన్యవాదాలు తెలిపినట్లు ఇరాన్ వార్తా సంస్థ తెలిపింది. ఇలా ఉండగా, ఇరాన్ అణు నిరాయ్యుదీకరణకు అంగీకరిస్తే ఈ సమస్యకు దౌత్యపరమైన పరిష్కారం లభించినట్లేనని ట్రంప్ దూత స్టీవ్ విట్కాఫ్ చెప్పారని టాస్ పేర్కొంది. అలా జరక్కుంటే పరిస్థితి దారుణంగా ఉంటుందని ఆయన వ్యాఖ్యానించినట్లు కూడా తెలిపింది.

## తెలంగాణ భవన్‌లో కేటీఆర్, తలసానిని పోలీసులు నిర్బంధించారు

విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్, తలసాని, ఇతర బీఆర్ఎస్ నేతలను నిర్బంధించారని దాసోజు శ్రవణ్ ఆరోపించారు. సికింద్రాబాద్ అస్తిత్వం కాపాడుకునేందుకు బీఆర్ఎస్ శాంతియుత ర్యాలీకి పిలుపునిస్తే రాత్రి నుంచి వందలాది మంది పోలీసులు మోహరించారని అన్నారు.సికింద్రాబాద్ నీ అయ్య జాగీరా? సికింద్రాబాద్ అస్తిత్వాన్ని నాశనం చేస్తావా..? అని సీఎం రేవంత్ రెడ్డి పై దాసోజు శ్రవణ్ ధ్వజమెత్తారు. శాంతియుత ర్యాలీ చేయొద్దని గాంధీ చెప్పాడా? అని మండిపడ్డారు. ఇప్పుడు ర్యాలీలపై జులుం చూపిస్తున్న నువ్వు ఎన్నిసార్లు ర్యాలీలు చేయలేదని నిలదీశారు. సీఎం ఆఫీస్, ఈడీ ఆఫీస్‌ల దగ్గర ధర్నాలు చేయలేదా? అని ప్రశ్నించారు. పోలీసులను ఉసిగొల్పి అడ్డమైన కేసులు పెడతారా? అని కాంగ్రెస్ సర్కార్‌పై దాసోజు శ్రవణ్ ఆగ్రహం వక్తం చేశారు. అక్రమంగా జర్నలిస్టులను అరెస్టు చేయించారని తెలిపారు. రేవంత్ రెడ్డి.. నీకు టైమ్ దగ్గర పడిందని వార్నింగ్ ఇచ్చారు. నాడు ఔరంగజేబు గోల్కొండపై దండెత్తి హైదరాబాద్ పేరు మార్చిండని గుర్తుచేశారు. మళ్లీ ఇవాళ రేవంత్ అనే నియంత సికింద్రాబాద్‌ను నామరూపాల్లేకుండా చేస్తున్నాడని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సికింద్రాబాద్‌కు 200 ఏండ్ల చరిత్ర ఉందని, సీఎం ఎన్ని ఆంక్షలు పెట్టినా సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడుకుంటామని అన్నారు.

## స్టార్టప్‌లలో నాయకత్వ స్థానానికి ఎదగాలి: మోదీ

ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా స్టార్టప్ ట్రెండ్స్, టెక్నాలజీలో భారత్ నాయకత్వం వహించాలని ఆకాంక్షించారు. కృత్రిమ మేధ(ఏఐ)లో మనం ముందంజలో ఉండాలని చెప్పారు. శుక్రవారం ఢిల్లీలో 'స్టార్టప్ ఇండియా' సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు. రాబోయే పదేళ్లలో నూతన స్టార్టప్ ఆవిష్కరణలు, సాంకేతికతకు మనమే సారథ్యం వహించేలా ఎదగాలని పేర్కొన్నారు. నూతన ఆలోచనలు, సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, అదే సమయంలో నాణ్యమైన ఉత్పత్తులను ప్రజలకు అందించాలని స్టార్టప్ కంపెనీలను కోరారు. ముఖ్యంగా తయారీ, పరిశోధనలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈనాటి పరిశోధనే రేపటి మేధో సంపత్తి అవుతుందన్నారు. స్టార్టప్‌లకు ప్రోత్సాహం ఇవ్వడానికి, నిధులు అందజేయడానికి తమ ప్రభుత్వం పలు పథకాలు తీసుకొచి?చనట్లు ప్రధానమంత్రి గుర్తుచేశారు. కాలం చెల్లించిన నిబంధనలు తొలగించామని అన్నారు. స్టార్టప్‌ల ప్రతినిధులతో మోదీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

## ఇదేం ప్రభుత్వం ఇంత దుర్మార్గమా?

బంధువులు స్వగ్రామానికి వెళుతుండగా పోలీసులు అడ్డుకోవడంపై గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని పిన్నెల్లికి తీసుకెళ్తుండగా పిడుగురాళ్ల మండలం కామేపల్లి సమీపంలోని రంగుల ఫ్యాక్టరీ వద్ద అందరినీ వెళ్లనివ్వమంటూ సీఐ బ్రహ్మయ్య, ఎస్ఐ నాగమల్లేశ్వరరావుల ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. కొన్ని వాహనాలకు మాత్రమే అనుమతి ఇస్తామని చెప్పారు. దగ్గరి బంధువులు చాలా మంది ఉన్నారని, వారందరి వాహనాలు అనుమతించాల్సిందేనని వైఎస్సార్‌సీపీ నేతలు కోరారు. ఇందుకు పోలీసులు ఒప్పుకోక పోవటంతో కాసు మహేష్రెడ్డి, గౌతమ్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి రోడ్డుపై బైఠాయించారు. 'ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారా? ఇలా చేయమంటూ మీకెవరు చెప్పారు? ఇదేం ప్రభుత్వం' అంటూ వారు ధ్వజమెత్తారు. 'మేము ఏం నేరం చేశాం? మట్టి చేసేందుకు కూడా పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలా?' అంటూ సాల్మన్ కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గంటన్నర వాగ్వాదం అనంతరం ఎట్టకేలకు అన్ని వాహనాలు వెళ్లేందుకు పోలీసులు అనుమతించారు. రాష్ట్రంలో నారా లోకేశ్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద సాల్మన్ మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం మాజీ మంత్రి మేరుగ నాగార్జునతో కలిసి మీడియాతో మాట్లాడారు. సాల్మన్‌ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన సీఐ, ఎస్ఐలను సస్పెండ్ చేయాలన్నారు.

## కాకినాడ నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తారు

కాకినాడలో ఉత్పత్తి అయ్యే గ్రీన్ అమ్మోనియాను జర్మనీతో పాటు ఇతర ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి చేస్తారని ఏపీ బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అన్నారు. గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్ట్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన శనివారం మాట్లాడారు. క్లీన్ ఎనర్జీ రంగంలో ఏపీ చరిత్ర సృష్టించనుందని ధీమా వ్యక్తం చేశారు. కాకినాడలో చేపట్టిన గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్ట్ ప్రపంచంలోనే ఈ తరహా తొలి అతిపెద్ద ప్రాజెక్ట్ అన్నారు. 10 బిలియన్ డాలర్ల ఇంటిగ్రేటెడ్ పెట్టుబడిలో 7.5 గిగావాట్స్ సోలార్-విండ్ కెపాసిటీ, 1 గిగావాట్ పంప్డ్ స్టోరేజ్ హైడ్రో ఉన్నాయన్నారు. ప్రాజెక్టు కోసం పరికరాల నిర్మాణం ప్రారంభం కావడం సరికొత్త మైలురాయిని సూచిస్తుందన్నారు. ఇది ఏపీని గ్రీన్ ఎనర్జీ ఎగుమతిదారుగా మార్చడానికి ఉత్ప్రేరకంగా పని చేస్తుందని తెలిపారు. సరికొత్త మైలురాయిని ఏపీ సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక ప్రాజెక్ట్ ఏపీ ప్రజలు గర్వించే స్థాయికి రాష్ట్రానికి తీసుకెళ్తుందని ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందనడానికి ఇదొక మచ్చు తునకగా నిలుస్తోందని తెలిపారు.

## ల్యాండ్ టైటిలింగ్ పేరుతో గత ప్రభుత్వం కుట్ర చేసింది

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో గత వైసీపీ ప్రభుత్వం ఏపీ ప్రజలపై కుట్ర చేసిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరోపించారు. నెల్లూరు జిల్లా పరిధిలోని అనంతసాగరం మండలంలో ఉన్న ఉప్పలపాడు గ్రామంలో ఆయన శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రైతులకు రాజముద్ర కలిగిన పట్టా పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరులో ఇప్పటికే 5,486 పట్టా పాసు పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. గత ప్రభుత్వంలో పట్టా పాసు పుస్తకాలపై వైయస్ జగన్ బొమ్మ వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ల్యాండ్ టైటిలింగ్ పేరుతో ప్రజల ఆస్తులను దోచుకునేందుకు యత్నించారని విమర్శలు గుప్పించారు. సర్వే రాళ్లపై కూడా జగన్ ఫోటో ముద్రించి ప్రజాధనం వృధా చేశారని ఎద్దేవా చేశారు. కానీ కూటమి ప్రభుత్వం రాజముద్రలతో కూడిన పాస్ పుస్తకాలను అందజేస్తూ రైతులకు భరోసా కల్పిస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి పక్షాలు పని చేస్తున్నాయని తెలిపారు.

## సికింద్రాబాద్‌పై ఆందోళనలకు మద్దతిస్తాం: కిషన్ రెడ్డి

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సికింద్రాబాద్ కోసం జరుగుతున్న పోరాటాలకు మద్దతిస్తామని చెప్పారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ స్పష్టత ఇచ్చారు. మరోవైపు. సికింద్రాబాద్‌లో అనూహ్య పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఈ ఉదయం నుంచి ఇక్కడ భారీగా పోలీసులు మోహరించారు. నిరసన తెలిపేందుకు వచ్చిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో ఈ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. సుదీర్ఘ చరిత్ర కలిగిన సికింద్రాబాద్ ఆనవాళ్లను తుడిచివేయడానికి ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ ర్యాలీ నిర్వహించాలని తలపెట్టింది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ దీనికి నాయకత్వం వహించారు. 'బచావో సికింద్రాబాద్' పేరుతో నేడు రైల్వే స్టేషన్ నుంచి శాంతి ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు.

# కొత్త అజెండాతో విదేశీ పెట్టుబడులే లక్ష్యం

పారిశ్రామిక దిశను నిర్దేశించే కీలక అజెండాలతో ప్రభుత్వం ముందుకు వెళ్లనుంది. ఈసారి దావోస్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన "నెక్స్ట్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-30"ను ఆవిష్కరించనుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజాల సమక్షంలో ఈ కొత్త విధానాన్ని ప్రకటించనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చడమే ఈ పాలసీ ప్రధాన లక్ష్యం. 2030 నాటికి ప్రపంచంలోని టాప్-3 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా తెలంగాణను నిలబెట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ విధానాన్ని రూపొందించింది. ఫార్మా, బయోటెక్, మెడికల్ డివైసెస్, రీసెర్చ్ రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇందులో పొందుపరిచారు. ఫార్మా రంగంలో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న గ్రీన్ ఫార్మా సిటీ రోడ్ మ్యాప్‌ను కూడా ఈ పాలసీ ద్వారా స్పష్టంగా ప్రకటించనున్నారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో భాగంగా, అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో గ్రీన్ ఫార్మా సిటీని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. జీరో లిక్విడ్ డిశ్చార్జ్ విధానంతో కాలుష్య రహితంగా, నివాసం-ఉద్యోగం-విద్య-వినోదం ఒకే ప్రాంగణంలో ఉండేలా 'వర్క్, లివ్, లెర్న్ అండ్ ప్లే' కాన్సెప్ట్‌లో ఈ నగరాన్ని తీర్చిదిద్దనున్నారు. జనవరి 19 నుంచి 23 వరకు దావోస్‌లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం పర్యటించనుంది. 'ఏ స్పిరిట్ ఆఫ్ డైలాగ్' అనే థీమ్‌తో జరుగనున్న ఈ సదస్సులో తెలంగాణకు పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన లక్ష్యంగా సీఎం సమావేశాలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు, మల్టీనేషనల్ కంపెనీల అధినేతలు, గ్లోబల్ ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇటీవల జరిగిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ -- 2025లో వచ్చిన దాదాపు రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు, అలాగే గత దావోస్ పర్యటనల్లో కుదిరిన ఒప్పందాల పురోగతిపై సీఎం ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించి, పెట్టుబడులు వేగంగా కార్యరూపం దాల్చేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈసారి దావోస్ టూర్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమికండక్టర్లు, లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్, ఐటీ, డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ వంటి కీలక రంగాల్లో పెట్టుబడులు సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. తెలంగాణలో పరిశ్రమలకు అనుకూల వాతావరణం, మౌలిక సదుపాయాలు, నూతన విధానాలను సీఎం రేవంత్ రెడ్డి అంతర్జాతీయ వేదికపై వివరించనున్నారు. దావోస్ పర్యటన అనంతరం సీఎం అమెరికా పర్యటనకు వెళ్లే అవకాశముందని సమాచారం. ఆ టూర్ ఖరారైతే ఫిబ్రవరి 1వ తేదీన హైదరాబాద్‌కు తిరిగి వచ్చే అవకాశం ఉంది. అమెరికా పర్యటనలో టెక్ కంపెనీలు, స్టార్టప్‌లు, ఇండియన్-అమెరికన్ వ్యాపారవేత్తలతో సీఎం సమావేశాలు జరపనున్నారని తెలుస్తోంది. ఇప్పటికే పలువురు అంతర్జాతీయ సంస్థలు తెలంగాణపై ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో ఈ విదేశీ పర్యటనలు రాష్ట్రానికి కీలకంగా మారాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రాణాలకు తెగించి సాధించుకున్న తెలంగాణలో ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు ఆశించారని, 2014 వరకు ఉద్యోగాల భర్తీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నగరంలోని శిల్పకళా వేదికలో గ్రూప్-3 అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సొంత లాభమే చూసుకుందని, యువత, నిరుద్యోగులను పట్టించుకోలేదన్నారు. కుటుంబం, పార్టీ, రాజకీయ అవసరాలే ప్రధానంగా గత సర్కార్ పని చేసిందని ఆరోపించారు. వారి ఉద్యోగాలు ఊడితేనే ఉద్యోగాలు వస్తాయని యువత భావించి ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని గుర్తు చేశారు. 14 ఏళ్ల పాటు గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదని అన్నారు. పోటీ పరీక్షలు నిర్వహించకపోవడం బాధ్యతారాహిత్యమైతే.. పేపర్లు లీక్ అవ్వడం మరో బాధ్యతారాహిత్యమని ఫైర్ అయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ విశ్వసనీయతను కూడా దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల గ్రూప్-1 నియామక పత్రాలు ఇచ్చే సమయంలో కూడా కోర్టుకు వెళ్లి కుట్రలు చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని తెలిపారు. ఉద్యోగాలు ఇవ్వడం మాకు బాధ్యత..మీకు జీవితమంటూ సీఎం రేవంత్ రెడ్డి కామెంట్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగం అంటేనే జీతం తీసుకోవడం కాదు.. ఒక భావోద్వేగమని అన్నారు. అందరికీ విద్య అందుతోందని.. కానీ, నాణ్యమైన విద్య అందడం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రైవేటు పాఠశాలల మీద ప్రజలకు ఎందుకు విశ్వాసం పెరిగిందని ప్రశ్నించారు. ఉచితంగా విద్యను అందజేస్తున్న ప్రభుత్వ పాఠశాలలకు ఎందుకు రావడం లేదని అన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తే.. ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపిస్తారని కామెంట్ చేశారు. లక్షల మంది ఇంజినీరింగ్ చేసి బయటకు వస్తున్నా.. అందరికీ ఎందుకు ఉద్యోగాలు రావడం లేదని ప్రశ్నించారు. జాబ్ మార్కెట్‌లో అవకాశాలు ఉన్నా స్కిల్ లేక అందుకోలేకపోతున్నామని, నైపుణ్యాభివృద్ధి కోసం యువత ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. ఒకప్పుడు పేదరికం పోగొట్టుకోవడానికి భూములు ఇచ్చేవాళ్లమని.. ఇప్పుడు ఇవ్వడానికి భూములు లేవని, నైపుణ్యమైన విద్యను మాత్రమే అందించగలమని అన్నారు.

# ప్రపంచ క్లీన్ ఎనర్జీలో ఏపీకి అగ్రస్థానం

ఈ దిశగా మరో చరిత్రాత్మక ముందడుగు పడిందని ఆయన ప్రకటించారు. కాకినాడలో ఏఎం గ్రీన్ సంస్థ ఏర్పాటు చేస్తున్న 1.5 మిలియన్ టన్నుల సామర్థ్యం గల గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు పరికరాల ఏర్పాటు కార్యక్రమం శనివారం ప్రారంభమైందని తెలిపారు. ఈ చరిత్రాత్మక కార్యక్రమంలో తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నామని ముఖ్యమంత్రి తన ప్రకటనలో పేర్కొన్నారు. 2024 అక్టోబర్‌లో తమ ప్రభుత్వం ప్రారంభించిన సమీకృత క్లీన్ ఎనర్జీ పాలసీ ఫలాలను ఇస్తోందని, ఆనాడు తామిచ్చిన హామీకి అనుగుణంగా ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడం గర్వకారణమైన మైలురాయి అని చంద్రబాబు అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా 10 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 83,000 కోట్లు) సమీకృత పెట్టుబడి వస్తోందని వివరించారు. ఈ పెట్టుబడిలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోనే 7.5 గిగావాట్ల సౌర, పవన విద్యుత్ సామర్థ్యం, 1 గిగావాట్ పంప్డ్ స్టోరేజ్ హైడ్రో ప్లాంట్లు కూడా ఏర్పాటవుతాయని తెలిపారు. ఇది రాష్ట్రంలో ఉన్న సమగ్రమైన క్లీన్ ఎనర్జీ వ్యవస్థకు నిదర్శనమని అన్నారు. ప్రపంచంలోనే ఈ తరహా ప్రాజెక్టు ఇదే మొదటిదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కాకినాడలో ఉత్పత్తి అయ్యే గ్రీన్ అమ్మోనియాను జర్మనీతో పాటు ఇతర ప్రపంచ దేశాల మార్కెట్లకు ఎగుమతి చేస్తారని వెల్లడించారు. దీనికి ఆంధ్రప్రదేశ్ వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుతో ప్రపంచ క్లీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానపరమైన మద్దతు, పారిశ్రామిక అనుకూల వాతావరణం వల్లే ఇలాంటి చరిత్రాత్మక ప్రాజెక్టులు రాష్ట్రానికి తరలివస్తున్నాయని చంద్రబాబు తన ప్రకటనలో వివరించారు. ఏపీలోని కాకినాడలో ఇవాళ కాకినాడ-ఏఎం గ్రీన్ సంస్థ గ్రీన్ అమ్మోనియా-గ్రీన్ హైడ్రోజన్ కాంప్లెక్స్ కు సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉమ్మడిగా శంఖుస్థాపన చేశారు. ఈ ఉదయం కాకినాడ చేరుకున్న వీరిద్దరూ నగరంలో ఏర్పాటు చేయనున్న ఈ భారీ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ప్రారంభించారు. ఏడాదికి 1.5 మిలియన్ టన్నుల గ్రీన్ అమోనియా ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మించనున్న ప్లాంట్ నమూనాను పరిశీలించారు. అనంతరం ఏఎం గ్రీన్ సంస్థ యంత్రపరికరాల బిగింపు పైలాన్ ను కూడా ఆవిష్కరించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా స్వగ్రామాన్ని మరిచిపోకూడదని సీఎం చంద్రబాబు తెలిపారు. మన సంస్కృతిని కాపాడుకుంటూనే, టెక్నాలజీని వాడుకోవాలన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ ఇది అన్నారు. 2027 జూన్ నాటికి తొలిదశ ఉత్పత్తి ప్రారంభమవుతుందని తెలిపారు. చరిత్రను తిరగరాయడంలో తెలుగువాడు ముందున్నందుకు గర్వంగా ఉందన్నారు. ఆనాడు ఎన్టీఆర్ చొరవతో నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ వచ్చిందని, బొగ్గు వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటోంది, కాలుష్యం వల్ల సముద్రాలూ పెనుమార్పులు వస్తున్నాయని తెలిపారు. కాబట్టి గ్రీన్ అమ్మోనియాతో భవిష్యత్తులో పెనుమార్పుకు నాంది పలుకుతున్నట్లు బాబు వెల్లడించారు. మరోవైపు బలమైన సంకల్పం ఉంటేనే ఏదైనా సాధించగలమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. చలమలశెట్టి అనిల్, మహేష్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అనేక కష్టనష్టాలను తట్టుకుని **AM** గ్రీన్' కంపెనీ పెట్టారన్నారు. '**AM** గ్రీన్' కంపెనీ 495 ఎకరాల్లో ఏర్పాటుకానుందని, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. గ్రీన్ హైడ్రోజన్ దిశగా మనం వేసే అడుగులు చాలా కీలకమని, క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని తెలిపారు. కాలుష్యరహిత ఇంధన ప్రయాణంలో ఇదో మైలురాయి అన్నారు. ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. నారావారిపల్లిలో కుటుంబ సమేతంగా సంక్రాంతి వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పెద్దపండుగైన సంక్రాంతికి అందరూ సొంతూళ్లకు వెళ్లాలని సూచించారు. సొంతూరిలో అయివారందరితో కలిసి పండుగలు జరుపుకుంటే బంధాలు బలపడుతాయని, మనుషుల మధ్య విశ్వాసం పెరుగుతుందని, ఒకరికి సహాయం చేయాలన్న ఆలోచన కూడా వస్తుందని పేర్కొన్నారు.

# వారు స్వేచ్ఛగా జీవించేలా చూడటం ప్రభుత్వ బాధ్యత కాదా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఘాటుగా స్పందించారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు పై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కక్షలతో ఎన్ని అరాచకాలు సృష్టిస్తారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "చంద్రబాబు... మీరు పాలించడానికి అర్హులేనా? రాజకీయ కక్షలతో ఎంతమంది ప్రాణాలను బలి తీసుకుంటారు? ముఖ్యమంత్రి పదవిలో ఉండి కూడా రెడ్‌బుక్ రాజ్యాంగం, రాజకీయ పాలన ముసుగులో ఇన్ని అరాచకాలకు పాల్పడతారా? మా పార్టీ కార్యకర్త, ఒక దళితుడు, ఒక పేదవాడు అయిన మందా సాల్మన్ హత్యకు గురైన ఘటనపై మీరు ఏం సమాధానం చెప్తారు? " అంటూ వైఎస్ జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో ఉన్న భార్యను చూడటానికి సొంత గ్రామానికి వచ్చిన సాల్మన్‌ను ఇనుప రాడ్లతో కొట్టి హత్య చేయడం అమానుషం అన్నారు. ఈ ఘటన పూర్తిగా వైసీపీ కార్యకర్తలను భయపెట్టేందుకు అధికార పార్టీ నేతలు, కొంతమంది పోలీసులు కలిసి చేస్తున్న కుట్రేనని మాజీ సీఎం జగన్ ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా, తమకు నచ్చని వారిని బెదిరించడం, హత్యా రాజకీయాలకు పాల్పడటం వల్లే పిన్నెల్లి గ్రామం నుంచి వందలాది వైసీపీ కార్యకర్తల కుటుంబాలు ప్రాణభయంతో ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నాటి నుంచి పల్నాడు జిల్లా సహా రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. పౌరులకు రక్షణ కల్పించడం, వారు స్వేచ్ఛగా జీవించేలా చూడటం ప్రభుత్వ బాధ్యత కాదా? అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఆ బాధ్యతను నిర్వర్తించడంలో విఫలమవడం మాత్రమే కాకుండా, కక్షల కోసం శాంతిభద్రతలను దెబ్బతీస్తూ హత్యా రాజకీయాలకు వెన్నుదన్నుగా నిలవడం ఘోరమైన నేరమని అన్నారు. ఇది స్పష్టమైన రాజ్యాంగ ఉల్లంఘన అని పేర్కొంటూ, హింసా రాజకీయాలకు పాల్పడుతున్న వారిని ప్రజలు ఎప్పటికీ క్షమించరని, తప్పకుండా మూల్యం చెల్లించాల్సి వస్తుందని మాజీ సీఎం జగన్ ట్విట్టర్ వేదికగా హెచ్చరించారు. సాల్మన్ కుటుంబానికి వైసీపీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగం ముసుగులో రాష్ట్రంలో హత్యా రాజకీయాలు సాగుతున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. కక్షపూరిత రాజకీయాల ఫలితంగానే గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త మందా సాల్మన్ కిరాతకంగా హత్యకు గురయ్యాడని ఆరోపించారు. అనారోగ్యంతో ఉన్న తన భార్యను చూసేందుకు సొంత గ్రుమామునికి వచ్చిన సాల్మన్‌పై ఇనుప రాడ్లతో దాడి చేసి ప్రాణాలు తీసిన ఘటన బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి వైఎస్సార్‌సీపీ పూర్తి అండగా నిలుస్తుందని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. ఈ పోస్టులో ఏం చెప్పారంటే.. సీఎం చంద్రబాబూ.. మీరు పాలించ డానికి అర్హులేనా? రాజకీయ కక్షలతో ఎంతమంది ప్రాణాలను బలి తీసుకుంటారు? ముఖ్యమంత్రి పదవిలో ఉండి కూడా రెడ్‌బుక్ రాజ్యాంగం, పొలిటికల్ గవర్నెన్స్ ముసుగులో ఇన్ని అరాచకాలకు పాల్పడతారా? మీ కక్షల పాలన ఫలితంగా గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన మా పార్టీ కార్యకర్త, ఒక దళితుడు, ఒక పేదవాడు అయిన మందా సాల్మన్ హత్యకు గురైన ఘటనపై మీరు ఏం సమాధానం చెబుతారు? అనారోగ్యంతో ఉన్న తన భార్యను చూడ్డానికి సాల్మన్ సొంత గ్రామానికి వెళ్తే ఇనుప రాడ్లతో కొట్టి హత్య చేస్తారా? పైగా సాల్మన్‌పైనే తప్పుడు ఫిర్యాదుతో కేసు పెట్టిస్తారా? ఇలాంటి దారుణాలు చేయడానికా మీరు అధికారంలోకి వచి?చంది? ఈ ఘటన ముమ్మాటికీ వైఎస్సార్‌సీపీని భయపెట్టడానికి, కట్టడిచేయడానికి మీరు, మీ పార్టీ వారి ద్వారా, కొంత మంది పోలీసులు ద్వారా చేస్తున్న, చేయిస్తున్న రాజకీయ హింసాత్మక దాడుల పరంపరలో భాగమే.

# సాధారణ ఛార్జీలు ఉంచుతూ ఏపీఎస్ఆర్టీసీని దేశానికి ఆదర్శంగా నిలబెడతాం

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఆర్టీసీకి ప్రతిష్టాత్మక గవర్నెన్స్ నౌ-ఆరో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సమ్మిట్ అవార్డు వచ్చిన సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయమై మంత్రి మాట్లాడుతూ ఆర్టీసీ డిజిటల్ సేవలకు అవార్డు రావడం గర్వకారణం అన్నారు. ఇదంతా ఆర్టీసీ అధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది ప్రజలకు అంకితభావంతో సేవలు అందిస్తుండడం వల్లనే సాధ్యమైందన్నారు. ప్రయాణికులకు ముందస్తు సమాచారం అందించడం ద్వారా సేవల నాణ్యత మరింత మెరుగుపడిందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. డిజిటల్ సాంకేతికతను ప్రజాసేవకు వినియోగించిన ఆర్టీసీ కృషికి ఇది ఒక మైలురాయిగా పేర్కొన్నారు. ప్రధాన బస్టాప్‌లలో ఆటోమేటిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్ అమలు చేయడం పట్ల ఆర్టీసీ అధికారులు, సిబ్బందిపై ప్రశంసల వర్షం కురిపించారు. సాంకేతికతను అందిపుచ్చుకొని సీఎం చంద్రబాబు నాయుడు విజన్ కు అనుగుణంగా ఆర్టీసీ ముందడుగు వేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో ప్రయాణికులకు మరింత ఆధునిక, సౌకర్యవంతమైన సేవలు అందిస్తామన్నారు. ప్రజా రవాణా రంగంలో మహిళలకు ఉచిత బస్సు, పండుగ వేళల్లో సాధారణ ఛార్జీలు ఉంచుతూ ఏపీఎస్ఆర్టీసీని దేశానికి ఆదర్శంగా నిలబెడతామని ప్రకటించారు. అదే విధంగా అవార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుకు అభినందనలను తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ)కు మరో జాతీయ అవార్డు దక్కింది. రాష్ట్రవ్యాప్తంగా బస్టాప్‌లలో ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ విజయవంతంగా అమలు చేసినందుకు గానూ ఏపీఎస్ఆర్టీసీకి ప్రతిష్టాత్మకమైన గవర్నెన్స్ నౌ -- 6వ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్ అవార్డ్ వరించింది. ఈ అవార్డు ద్వారా ప్రయాణికుల సౌకర్యార్థం డిజిటల్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించిన ఏపీఎస్ఆర్టీసీ కృషికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఈ అవార్డుపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందిస్తూ.. ఏపీఎస్ఆర్టీసీకి ప్రతిష్టాత్మక గవర్నెన్స్ నౌ - 6వ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్ అవార్డు రావడం గర్వకారణమని అన్నారు. ఈ విజయం ఆర్టీసీ అధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది అందరూ ప్రజలకు అంకితభావంతో అందిస్తున్న సేవలకు నిదర్శనమని అభివర్ణించారు. ప్రధాన బస్టాప్‌లలో అమలు చేసిన ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ ద్వారా ప్రయాణికులకు రియల్- టైమ్, స్పష్టమైన సమాచారం అందుతోందని తెలిపారు. ముందస్తు సమాచారం అందించడం వల్ల సేవల నాణ్యత గణనీయంగా పెరిగిందని మంత్రి తెలిపారు. ఈ అవార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుతో పాటు సిబ్బందిని మంత్రి అభినందించారు. సీఎం చంద్రబాబు నాయుడు విజన్‌కు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుని ఆర్టీసీ ముందడుగులు వేస్తోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రయాణికులకు మరింత ఆధునిక, సౌకర్యవంతమైన సేవలు అందిస్తామన్నారు. ప్రజా రవాణా రంగంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పండుగల సమయంలో సాధారణ ఛార్జీలు కొనసాగిస్తూ ఏపీఎస్ఆర్టీసీని దేశానికి ఆదర్శంగా నిలబెడతామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. పాజెక్టులు కడితే.. వాటిపై కాంగ్రెస్ స్టిక్కర్లు వేసుకోవాలని చూస్తున్న రేవంత్ రెడ్డి ఆర్భాటాన్ని చూస్తే జాలేస్తోందని బీఆర్ఎస్ ముఖ్య నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు చేశారు. ఈ మేరకు హరీష్ రావు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నిర్మించిందేం లేక కేసీఆర్ పూర్తి చేసిన ప్రాజెక్టులు, నిర్మాణాలకు రిబ్బన్ కట్ చేయడమే పనిగా పెట్టుకున్నారు. కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు అన్నట్లు.. సీఎం పదవి కలిసొచ్చిన రేవంత్ రెడ్డికి కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు, ఉద్యోగ నియామకపత్రాలు రెడీ మేడ్‌గా తయారై ఉన్నాయి.

# త్వరలో మున్సిపల్ ఎన్నికలు.. కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిందే

ఇది గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ బలపడుతోందనేందుకు స్పష్టమైన నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని... ఆ పార్టీ ముక్కలవడం ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు గుప్పిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల రాజకీయాలకు పరిమితమైందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతోందని, అయినా కాంగ్రెస్ కేంద్ర పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందని.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పేర్కొన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చేసిన కృషిని ఆయన అభినందించారు. దాదాపు 5 వేల సర్పంచ్ స్థానాలకు పోటీ చేశామని.. గతంలో కంటే బీజేపీ సర్పంచ్‌ల సంఖ్య పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ బలోపేతమైందని.. ఇందుకు ఈ ఫలితాలే నిదర్శనమని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ త్వరలో ముక్కలవుతుందని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తెలంగాణ బీజేపీ చీఫ్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లడం, సభలు నిర్వహించడం తప్ప ఏమీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం కమిషన్‌గా మారిపోయిందని, పారిశ్రామికవేత్తలను బెదిరిస్తుందని ఆరోపణలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు పెద్దఎత్తున నిధులు అందిస్తోందని.. వాటితోనే అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రాజెక్టులకు, విద్యాలయాలకు భూమి కేటాయించడం లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఏమీ చేయలేదని రాంచందర్ రావు విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధికి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం లేదని, కేంద్ర నిధులతోనే చేయవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర పథకాలపై అబద్ధాలు ప్రచారం చేస్తోందని.. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో కేంద్ర పథకాలను తీసుకెళ్లాలని సూచించారు. ఇటీవల త్రివేండ్రం ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేశామని.. కేరళలో కార్యకర్తలపై దాడులు జరిగినా పట్టువదలకుండా పనిచేశామని, ముంబై కార్పొరేషన్‌లోనూ గెలిచామని గుర్తుచేశారు. బీఎంసీ ఎన్నికల్లో 29 మున్సిపాలిటీల్లో 25 స్థానాల్లో బీజేపీ గెలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలన్నారు రాంచందర్ రావు. ప్రజల సేవకు కమిట్మెంట్‌తో పనిచేస్తామని, ప్రజలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీలకు కేటాయించిన ప్రాంతాల్లో నాయకులు అక్కడే ఉండాలని, బీజేపీ జెండాను ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పిలుపునిచ్చారు.

## కాకినాడ విచ్చేయచున్న డిప్యూటీ సీఎం గారిని హెలి ఫ్యాట్ వద్ద గౌరవపూర్వక స్వాగతం పలికిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట కాకినాడ జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** ఏపీలో అతిపెద్ద గ్రీన్ అమోనియా ప్రాజెక్ కు శంకుస్థాపన చేసేందుకు కాకినాడ విచ్చేసిన డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని హెలి ఫ్యాట్ వద్ద గౌరవపూర్వక స్వాగతం పలికిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ గ్రీన్ అమోనియా ఉత్పత్తిలో కొత్త చరిత్రకు నేడు ఆంధ్రప్రదేశ్ లో శ్రీకారం.. చుట్టేందుకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఏపీలో అతిపెద్ద గ్రీన్ అమోనియా ప్రాజెక్టు కాకినాడలో ఏర్పాటు చేయడం ద్వారాఏటా 1.5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఎగుమతి. జర్మనీ, సింగపూర్, జపాన్ కు అమ్మోనియా ఎగుమతులు. గ్రీన్ ఎనర్జీ రంగంలో 8 వేలమందికి ఉద్యోగ అవకాశాలు ద్వారా యువతకు మేలు జరుగుతుందని నవీన్ తెలియజేశారు ...

## శ్రీభీమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి





**శ్రీశైలం జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** భీమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్రుగోదావరి జిల్లా ద్రాక్షారామం లోని స్వయంభువు శ్రీభీమేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీభీమేశ్వరస్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించిన శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికిన ఈవో, వేద పండితులు.

## జాయింట్ కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం లో శనివారం మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన పులి శ్రీనివాసులు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన యర్రగొండపాలెం టీడీపీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు

## దళిత యువకుడి హత్యపై వై.యస్.ఆర్ సీపీ ఆగ్రహం






అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఈదరపల్లి నందు ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. పల్నాడు జిల్లా పిన్నెల్లిలో దళిత యువకుడు మండా సాల్మన్‌ను పాశవికంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ శనివారం అమలాపురం నందు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ధ్వజమెత్తింది. ఈ నిరసన కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు, చిర్ల జగ్గిరెడ్డి ,మాజీ మంత్రివర్యులు,ప్రస్తుత్రా.నా.జ మెంబర్,అమలాపురం నియోజకవర్గం పార్లిమెంట్ కో-ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ , అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ,నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బొమ్మి ఇజ్రాయేల్ గారు,కుడుపూడి సూర్యనారాయణ రావు , మాజీ ఎంపి చింతా అనురాధ,ముమ్మిడివరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పొన్నాడ సతీష్ ,గన్నవరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు ,మరియు రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీనివాసరావు ,వంటెద్దు వెంకన్నాయుడు ,నాగిరెడ్డి గారు, సి. ఈ.సి ,మెంబర్ పితాని బాలకృష్ణ ,ఎస్.ఇ .సి ,మెంబర్ కుడుపూడి బాబు ,మరియు ముఖ్యనాయకులు,ప్రజాప్రతినిధులు పెద్దయెత్తున పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. దళితులహక్కులనుకాలరాస్తున్నారని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు.

## సూరసేన యానాం కోకో బీచ్‌లో అంబరాన్నంటిన సంక్రాంతి ముగింపు సంబరాలు

ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు గారి ఆధ్వర్యంలో జనసంద్రమైన తీరం.





**అమలాపురం జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలంలో సురసేనాయానాం ఆంధ్ర గోవా కోకో బీచ్‌లో గత మూడు రోజులుగా జరుగుతున్న సంక్రాంతి సంబరాలు ముగింపు వేడుకలు శుక్రవారం అత్యంత అంగరంగ వైభవంగా జరిగాయి. స్థానిక శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారి ప్రత్యేక పర్యవేక్షణలో నిర్వహించిన ఈ ముగింపు వేడుకలకు మునుపెన్నడూ లేని విధంగా లక్షలాదిగా జనం తరలివచ్చారు. ఈ ముగింపు వేడుకలో సినీ సంగీత లోకపు దిగ్గజాలు గీతామాధురి, మోహన భోగరాజు, సాకేత్, అరుణ్ మరియు నెల్లూరు సింగర్స్ తమ గాత్రంతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. 'సరిగమప' ఆర్కెస్ట్రా టీం అందించిన సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి తన నటనతో, హాస్యంతో నవ్వుల పువ్వులు పూయించారు. అనంతరం 'ఢీ' ఫేమ్ డ్యాన్సర్లు తేజస్విని, గోవింద్ మాస్టర్ టీం తమ డ్యాన్స్ పర్ఫార్మెన్స్‌తో స్టేజ్‌పై మంటలు పుట్టించారు. ఇన్‌స్టాగ్రామ్ ఫేమ్ వెరోనికా రాకతో యువతలో ఉత్సాహం రెట్టింపయ్యింది. ఆకాశంలో అద్భుతమైన బాణాసంచా ప్రదర్శన ( ఫైర్ వర్క్ డిస్ప్లే ) జరిగింది. రంగురంగుల వెలుగులతో కోకో బీచ్ ఆకాశం కొత్త శోభను సంతరించుకుంది. ఈ బాణాసంచా వెలుగులు పర్యాటకులను, స్థానికులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు గారు మాట్లాడుతూ.. నా నియోజకవర్గం మరియు ఉభయ రాష్ట్రాల లో ఉన్న ఆడపడుచుల మానసిక ఉల్లాసం కోసం ఈ సంబరాలను ప్రారంభించానని తెలుగు సంస్కృతిని కాపాడుతూ, పర్యాటకాన్ని ప్రోత్సహించడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సంక్రాంతి సంబరాలు ఇంతటి భారీ విజయాన్ని అందించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేటి నుంచి 23 వరకు చిలకలూరిపేటలో జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శ పోటీలు: ప్రత్తిపాటి

ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్ సహాయ సహకారాలతో రాష్ట్రం గర్వించేలా జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు, ఆవుల అందాల ప్రదర్శన.

పోటీలకు ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు.

పోటీల్లో గెలుపొందిన ఎడ్ల యజమానులకు వారిచేతుల మీదుగా నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికల అందజేత.

ప్రత్తిపాటి ఫౌండేషన్, దాతల సహకారంతో నిర్వహించే పోటీలకు ఒంగోలు జాతి ఎడ్ల పోషకులు, రైతులు, ఎడ్ల అభిమానులకు స్వాగతం.

18 న ఉదయం 9 గంటలకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీముఖ్యమంత్రి వర్యులు, స్వర్గీయ ఎన్టీఆర్ కు ఘన నివాళులతో పోటీలు ప్రారంభం

పల్నాడు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి, విద్యుత్ శాఖా మాత్యులు గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు చేతులుమీదుగా పోటీలకు శ్రీకారం చుట్టనున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు, కూటమి నాయకులు.

ఎడ్ల బలప్రదర్శన పోటీల నిర్వహణ ఏర్పాట్లు పరిశీలించి, మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** తెలుగు రాష్ట్రాలు గర్వించేలా.. తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలైన జాతీయస్థాయి ఒంగోలు ఎడ్ల బలప్రదర్శన పోటీలను 6 రోజుల పాటు భారీఎత్తున చిలకలూరిపేట పట్టణ కేంద్రంలో నిర్వహించనున్నట్టు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో గల గోల్కొండ గార్డెన్స్ లో ఆదివారం నుంచి ప్రారంభం కానున్న ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీల ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. కూటమినాయకులు, ఎడ్ల బలప్రదర్శన నిర్వాహకులతో కలిసి శనివారం నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

**ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో చిలకలూరిపేటకు ప్రత్యేక బ్రాండ్.**

తెలుగువారి ఆరాధ్య దైవం, స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్థంతి, యువనేత, మంత్రి నారా లోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకొని, చిలకలూరిపేట కేంద్రంగా జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు, ఒంగోలు జాతి ఆవుల అందాల పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని మాజీమంత్రి ప్రత్తిపాటి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ సహాయ సహకారాలతో పెద్దఎత్తున పోటీలను నిర్వహిస్తున్నట్టు ఆయన స్పష్టంచేశారు. ఎడ్ల బలప్రదర్శన పోటీల నిర్వహణలో ప్రత్యేక బ్రాండ్ ఉన్న చిలకలూరిపేటలో 18వ తేదీ నుంచి 23 వరకు పోటీలు నిర్వహించనున్నట్టు చెప్పారు. తొలిరోజు (ఆదివారం) పోటీలను పల్నాడు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి, విద్యుత్ శాఖా మంత్రి గొట్టి పాటి రవికుమార్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు చేతులు మీదుగా ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతాయని ప్రత్తిపాటి చెప్పారు. 6 రోజులు జరిగే పోటీలకు ప్రతి రోజూ ఒకరూ లేదా ఇద్దరు మంత్రులు ప్రత్యేక అతిథులుగా హాజరు కానున్నారు.22 లేదా 23 తేదీల్లో కేంద్రమంత్రి పెమ్మసాని హాజరవుతారు.తర్వాత ప్రతి రోజు ఒకరు లేదా ఇద్దరు మంత్రులు ఎడ్ల బలప్రదర్శర పోటీలకు ప్రత్యేక అతిథులుగా హాజరై, పోటీలను ప్రారంభించడం, గెలుపొందిన ఎడ్ల యజమానులకు బహమతులు ప్రదానం చేయడం జరుగుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఇప్పటికే పోటీల నిర్వహణ, ఏర్పాట్ల గురించి మంత్రులు ఎన్.ఎండీ.ఫరూక్, పీ.నారాయణ, కింజరాపు అచ్చెన్నాయుడు, ఆనం రామనారాయణ రెడ్డి, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి,వంగలపూడి అనిత లకు తెలియచేశామని, వారు ఎవరెవరు ఎప్పుడు వచ్చేది రేపు తెలియచేయనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. అదేవిధంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రేపు అమెరికా నుంచి వస్తున్నారని, ఆయన తప్పకుండా 22, లేదా 23 తేదీల్లో ఎడ్ల బలపదర్శర పోటీలకు హాజరవుతానని చెప్పారని ప్రత్తిపాటి తెలిపారు.

**ఎడ్ల పోషణపై రైతుల్లో ఆసక్తి, స్ఫూర్తి కలిగించడమే పోటీల నిర్వహణ ప్రధానోద్దేశం.**

రైతాంగానికి సంతోషాన్నిచ్చేవి.. వారికి అత్యంత కన్నుల పండువగా నిలిచేవి అయిన ఎడ్ల బలప్రదర్శన పోటీల నిర్వహణలో రాష్ట్రానికి ప్రత్యేకత ఉంది. ముఖ్యంగా పల్నాడు జిల్లాకు ఈ పోటీల్లో ఎంతో గొప్పఖ్యాతి ఉందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఈ విధమైన ఎడ్ల బలప్రదర్శన పోటీల నిర్వహణ వల్ల ఎడ్ల పెంపకం, పోషణపై రైతులకు ప్రత్యేక ఆసక్తి, స్ఫూర్తి కలుగుతాయన్నారు. రాష్ట్రం గర్వించేలా జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన, ఒక్కరోజు నిర్వహించే ఒంగోలు జాతి ఆవుల అందాల పోటీలను ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని ప్రత్తిపాటి కోరారు. పోటీల నిర్వహణకు తరలివచ్చే ఎడ్ల యజమానులు, రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని, నిర్వహణకోసం 11 ప్రత్యేక కమిటీలు వేయడం జరిగిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. బలప్రదర్శన పోటీల్లో ప్రత్యేక మరియు సుదీర్ఘ అనుభవమున్న సాంబశివరావు నిర్దేశకత్వంలో ఈ పోటీలను నిర్వహించనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు.

**6 రోజులు.. 8 విభాగాలు.. 160 వరకు ఎడ్ల జతలు పాల్గొనే పోటీలను జయప్రదం చేయండి :** యలం సాంబశివరావు (ఎడ్ల బలప్రదర్శన పోటీల ప్రధాన నిర్వాహకులు) గతంలో 4 సార్లు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహించడం జరిగిందని, ఇప్పుడు 5వ సారి నిర్వహించే పోటీలను మరింత ప్రతిష్టాత్మకంగా చేపట్టామని ఎడ్ల బలప్రదర్శన పోటీల ప్రధాన నిర్వాహకులు యలం సాంబశివరావు తెలియచేశారు. 18న ఉదయం 9 గంటలకు పాలపళ్ల విభాగం దూడలతో పోటీలను ప్రారంభించనున్నట్టు ఆయన చెప్పారు. పాలపళ్ల సైజులో 30 జతలు పోటీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. పాలపళ్ల విభాగానంతరం రెండుపళ్లు, నాలుగుపళ్లు, తర్వాత 6 పళ్ల విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. చివరికి సీనియర్స్ విభాగంతో పోటీలను ముగిస్తామని, పోటీల్లో పాల్గొనే ప్రతి ఎడ్ల జతకు గెలుపు ఓటములతో సంబంధ లేకుండా కన్సోలేషన్ బహుమతులు అందించనున్నట్టు సాంబశివరావు తెలియచేశారు. మొత్తం 8 విభాగాల్లో 150 నుంచి 160 వరకు ఎడ్ల జతలు పాల్గొంటాయన్నారు. ఎడ్ల బలప్రదర్శన పోటీలకు ఎడ్ల అభిమానులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎడ్ల బలప్రదర్శన పోటీల ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి వెంట జీ.డి.సి.సి. బ్యాంకు మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు, పేర్ని వీర నారాయణ, యలం సాంబశివరావు, తెల్లప్రోలు వీరయ్య చౌదరి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, టీడీపీ నాయకులు మద్దూరి వీరారెడ్డి, మద్దుమాల రవి, మద్దిబోయిన శివ, బత్తినేని శ్రీనివాసరావు, మురకొండ మల్లిబాబు, జంగా వినాయకరావు, పిల్లి కోటేశ్వరరావు, కక్కెర నాగేశ్వరరావు , గోపాలం నాగేశ్వరరావు, తుబాటి శ్రీహరి, మద్దినేని సుబ్బారావు, తోట బ్రహ్మస్వాములు, కోటేశ్వరరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ చల్లా ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన శ్రీకృష్ణదేవరాయల జయంతి ఉత్సవాలు




**ఆలమూరు, జనవరి 17(అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం ఆలమూరులో శనివారం వంగవీటి మోహనరంగా విగ్రహం వద్ద శ్రీకృష్ణదేవరాయల జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ముందుగా శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు 1509 నుండి 1529 సంవత్సరం వరకు విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన గొప్ప చక్రవర్తి అని, భారతీయ చరిత్రలో అత్యంత ముఖ్యమైన పాలకుల్లో ఒకరిని, ఆయన కాలంలో సామ్రాజ్యం వైభవాన్ని చూసిందని, ప్రజలంతా ఆనందంగా ఉండేవారని డాక్టర్ చల్లా అన్నారు.శ్రీకృష్ణదేవరాయల జయంతి ఉత్సవాలు సందర్భంగా భారీ కేక్ కట్ చేసినారు,అనంతరం పేదలకు, వృద్ధులకు, దివ్యాంగులకు వస్త్ర దానం చేసినారు.తరువాత అక్కడ నుంచి భారీ ర్యాలీతో వెళ్లి ఆలమూరు ప్రభుత్వాసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్స్ పళ్ళు పంచి పెట్టినారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్, కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ సలాది రామకృష్ణ, వైయస్సార్సీపి ఆలమూరు మండల కన్వీనర్, చెముడులంక సర్పంచ్ తమ్మన శ్రీనివాసు, ఆలమూరు మండల కాపు సంఘం అధ్యక్షులు గొ్రిపూడి పెద్దకాపు,ఆలమూరు శ్రీకృష్ణదేవరాయలు కాపు సంఘం అధ్యక్షులు చల్లా నానాజీ, గౌరవాధ్యక్షులు రామానుజుల శేషగిరిరావు,సెక్రటరీ ఎలుగుబంటి సాయిబాబా, వైస్ ప్రెసిడెంట్ శ్రీపతి సూర్యనారాయణ,ట్రెజరర్ శ్రీపతి వీర్రాజు,చల్లా లక్ష్మీ భూషణం,పురుషోత్తం వీర్రాజు, కొప్పిరెడ్డి శ్రీను, ఎలుగుబంటి చంటి,ఎలుగుబంటి బూరయ్య, డిపి రావు, సామంతుల నాని, సామంతుల పెద్దకాపు, చల్లా సత్తిబాబు, చల్లా సూరిబాబు, చల్లా సతీష్, చల్లా భాస్కరరావు, చల్లా ప్రభ, చల్లా ఉదయం, చల్లా పెరుమాళ్ళు, తాకాసి తాతారావు, తిరణం ఉమ, గంట్రోతు సత్తిబాబు,తాకాసి సత్తిబాబు, చోడిశెట్టి ఏసు, వెంపల శంకరం,గంట్రోతు మణికుమార్, ఎలుగుబంటి దుర్గాప్రసాద్, అద్దరి వెంకటేశ్వరరావు, నారిపిరెడ్డి అప్పారావు, పసుపులేటి రాంబాబు, గంధం సూరిబాబు, గంధం సత్యనారాయణ, చిన్న శివ, చిన్నం భాస్కరరావు, దొండపాటి చంటి, మోటూరి సురేష్, అడబాల శ్రీను, తమ్మన హరి,తోట కొండయ్య,చీమకుర్తి శ్రీను(మట్టి శ్రీను),గోపిశెట్టి వీర నాగేంద్ర కుమార్ (లడ్డ), పులుపు వీర మధు, మహిపాల సాయి, కొప్పినీడి గోపికృష్ణ, కొమ్మిశెట్టి వీరబాబు,శివ, సత్తిబాబు, మణికంఠ,ప్రసాదు,పెద్దికొండ దుర్గాప్రసాద్, పెద్దికొండ వెంకటేష్, చిన్నం సాయి, కొమ్మిశెట్టి పృథ్వీరాజ్,కొమ్మిశెట్టి నందకిషోర్, చిన్నం వాసు, బాదంపూడి గణేష్, బాదంపూడి అంజి, కొమ్మిశెట్టి సుధీర్, చిన్నం నాని మరియు అధిక సంఖ్యలో కాపు సోదరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన జాతర కు విరివిగా విరాళాలు



**కోడుమూరు జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి తిరునాల క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు ఇస్తున్నారు. పట్టణంలోని పలు వీధుల్లో ప్రజలు కమిటీ సభ్యులకు విరాళాలు అందచేస్తున్నారు. ఈ ఏడాది కూడా మన ఊరు మన జాతర ఘనంగా జరగాలని కోరుకుంటూ విరాళాలు స్వచ్ఛందంగా ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు. ఈ సందర్భంగా దాతల సహకారం మరువలేనిదని సభ్యులు పేర్కొంటున్నారు.

## మన ఊరు మన జాతర కు మేము సైతం అంటున్న డాక్యుమెంట్ రైటర్లూ



**జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** శ్రీ చౌడేశ్వరి దేవి తిరునాల క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు డాక్యుమెంట్ రైటర్లూ సైతం తమ వంతు ఆర్థిక సహకారం చేస్తున్నారు. మన ఊరు మన జాతర కార్యక్రమాలకు వారు సైతం తమ వంతు సహకారం అందిస్తున్నారు. మంచి కార్యక్రమాలకు మేముయెప్పుడు ముందే ఉంటామని కోడుమూరు డాక్యుమెంట్ రైటర్లూ అంటున్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు కోడుమూర్లో మరెన్నో జరగాలని వారు ఆశిస్తున్నారు.

# ఆనందరావు గారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అద్భుతం - ఎంపీ హరీష్ గారు మరియు ఎమ్మెల్యేల ప్రశంసల జల్లు!



**అమలాపురం జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం లో సురసేనాయానాం (ఆంధ్రా గోవా) కోకో బీచ్ తీరాన ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ ముగింపు వేడుకల్లో అమలాపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ హరీష్ గారు, కొత్తపేట ఎమ్మెల్యే శ్రీ బండారు సత్యానందరావు గారు, మరియు ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే శ్రీ దాట్ల బుచ్చిబాబు గారు ముఖ్య అతిథులుగా హాజరై అత్యంత ఉత్సాహంగా సాగిన ఈ సంక్రాంతి సంబరాల వేడుకను వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "కోనసీమ సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ఎమ్మెల్యే ఆనందరావు గారు ఇంత ఘనంగా వేడుకలు నిర్వహించడం చాలా సంతోషకరం. లక్షలాది మంది ప్రజలను, యువతను ఏకతాటిపైకి తెచ్చి, ఒక పండుగను ప్రజా ఉత్సవంగా మార్చడం ఆనందరావు గారి దక్షతకు నిదర్శనం" అని కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ గారు మాట్లాడుతూ "ఆనందరావు గారు కేవలం అభివృద్ధిలోనే కాదు, ప్రజలకు వినోదాన్ని, మన సంస్కృతిని అందించడంలోనూ మేటి అని నిరూపించారు అని అన్నారు బండారు సత్యానందరావు గారు మాట్లాడుతూ "ఇంత పెద్ద ఎత్తున జనసందోహాన్ని క్రమశిక్షణతో నిర్వహించడం అభినందనీయం. ఆనందరావు గారి సంకల్పం గొప్పది అని అన్నారు .దాట్ల బుచ్చిబాబు గారు మాట్లాడుతూ "ఆంధ్రా గోవా తీరంలో ఈ వేడుకలు సరికొత్త చరిత్రను సృష్టించాయి. ఆనందరావు గారు నియోజకవర్గ ప్రజల పట్ల చూపిస్తున్న ఈ ప్రేమే ఆయనను అగ్రస్థానంలో ఉంచుతుంది."యానాం కోకో బీచ్‌లో జన జాతర! ఎమ్మెల్యే ఆనందరావు గారి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగింపు వేడుకలు అదిరిపోయాయి! డ్యాన్స్, స్టార్ సింగర్స్ పాటలు, బాణాసంచా వెలుగులు ముగింపు వేడుక అద్భుతం అని లక్షలాది మంది ప్రజల మధ్య చరిత్ర సృష్టించిన ఘనత మన ఆనందరావు గారికే దక్కుతుంది అని అన్నారు .అనంతరం ఎమ్మెల్యే ఆనందరావు గారు అతిథులను శాలువాతో సత్కరించారు. ఈ వేడుకలో అముడా చైర్మన్ అల్లాడ అల్లాడ స్వామినాయుడు, ఆకుల రామకృష్ణ, దేశంశెట్టి లక్ష్మీనారాయణ మరియు అధిక సంఖ్యలో ప్రజలు, పర్యాటకులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మహిళల శ్రమను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధి దిశగా సాగుతుంది సామాజిక కార్యకర్త గుజ్జుల. గౌరీశ్వర నాయుడు

- ప్రజా సమస్యలపై నిరంతర పోరాటమే సి.పి.ఐ.(ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ లక్ష్యం... పిక్కిలి వెంకటేశ్వర్లు
- గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా మహిళల ముగ్గుల పోటీలు.. నందికొట్కూరులో విశేష స్పందన... బీబీ
- ముగ్గుల పోటీలలో మహిళల ప్రతిభ.... ముత్తు జాబీ
- మహిళల ఆత్మవిశ్వాసం పెంచే కార్యక్రమాలు విస్తరించాలి... సురభి



**నందికొట్కూరు జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** కనుమ పండుగను పురస్కరించుకుని నందికొట్కూరు పట్టణంలోని వాల్మీకి నగర్, పగిడ్యాల రోడ్‌లో జాతీయ ప్రగతి శీల మహిళా సంఘం, నందికొట్కూరు ఆధ్వర్యంలో, సి.పి.ఐ.(ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ, నంద్యాల జిల్లా పర్యవేక్షణలో మహిళల కోసం సాంస్కృతిక-- సామాజిక అవగాహనతో కూడిన ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ సంస్కృతి, గ్రామీణ వ్యవసాయ సంప్రదాయాలకుమూలస్తంభాలైన గోవులు, ఎద్దుల సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా రైతులను శాలువాలు, పుష్పమాలలు, స్మారక చిహ్నాలతో ఘనంగా సన్మానించారు. ఉత్పత్తి రంగంలోనే కాకుండా కుటుంబ వ్యవస్థను నిలబెట్టడంలోనూ నిరంతరం శ్రమిస్తున్న మహిళల కృషికి గుర్తింపునిచ్చే ప్రయత్నంగా ఈ కార్యక్రమం నిలిచింది. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో

ప్రథమ బహుమతి: 5 బాక్సుల స్టీల్ లంచ్ క్యారియర్
ద్వితీయ బహుమతి: 4 బాక్సుల స్టీల్ లంచ్ క్యారియర్
తృతీయ బహుమతి: 3 బాక్సుల స్టీల్ లంచ్ క్యారియర్

అలాగే 28 మంది మహిళలకు ప్రోత్సాహక బహుమతులుగా స్టీల్ పాత్రలు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న 50 మంది మహిళలకు ఒక్కొక్కరికి 1 కిలో బాస్మతి బియ్యం ప్యాకెట్ అందించి మహిళల పట్ల సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నందికొట్కూరు సామాజిక కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ, "మహిళల శ్రమను గుర్తించని సమాజం నిజమైన అభివృద్ధిని సాధించలేదు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు గ్రామ స్థాయిలో విస్తరించాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అవసరమైన బహుమతులు మరియు బాస్మతి బియ్యం ప్యాకెట్లను గుజ్జుల గౌరీశ్వర నాయుడు స్వయంగా సహకరించడం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ.(ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పిక్కిలి వెంకటేశ్వర్లు, నందికొట్కూరు తాలుకా నాయకులు లింగాల శ్రీనివాసులు, నందికొట్కూరు మండల కార్యదర్శి కాటేపోగు స్వామన్న, నందికొట్కూరు పట్టణ కార్యదర్శి మండ్ల రామకృష్ణ, బోయ ఉపేంద్ర నాయుడు, జిల్లానాయకురాలు బోయ లక్ష్మీ దేవి, బీబీ, అలాగే పార్టీ సభ్యులు ముత్తు జాబీ, మణికుమారి, సురభి, వడ్డే నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల పర్యవేక్షణ మరియు కమిటీ సభ్యులు బత్తుల మధు, సునీత విజేతలను ఎంపిక చేశారు. ఈ వేడుకకు మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా మహిళలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ, వారి శ్రమకు గౌరవం చెల్లించే వేదికగా ఈ కార్యక్రమం నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. మొత్తంగా ఈ కార్యక్రమం మహిళల శ్రమను గౌరవించే సమాజ నిర్మాణానికి దిశానిర్దేశం చేసే ఒక మంచి ప్రయత్నంగా నిలిచి, విజయవంతంగా ముగిసిందని వారు పేర్కొన్నారు.

# కుంభమేళాను తలపించిన సరస్ మేళా : ప్రత్తిపాటి



ముఖ్యమంత్రి వినూత్న ఆలోచన, కేంద్రమంత్రి పెమ్మసాని కృషి వల్లే అఖిలభారత డ్వాక్రా బజార్ గుంటూరులో ఏర్పాటైంది.

స్వయం సహాయక సంఘాల మహిళలు నాణ్యమైన ఉత్పత్తులు.. చౌక ధరకే అందుబాటులో.

గుంటూరులోని సరస (అజీవిక) మేళాను సందర్శించి, డ్వాక్రా ఉత్పత్తుల విక్రేతలతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** ఉత్తరాదిన భారీఎత్తున నిర్వహించే కుంభమేళాకు ఏమాత్రం తీసిపోని విధంగా గుంటూరులో ఏర్పాటు చేసిన సరస్ మేళా విజయవంతం అయిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.కేంద్ర మంత్రి, గుంటూరు పార్లమెంట్ సభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్ కృషి, ముఖ్యమంత్రి చంద్రబాబు వినూత్న ఆలోచనల వల్లే ఆల్ ఇండియా డ్వాక్రా బజార్ గుంటూరుకు తరలివచ్చిందని ఆయన తెలిపారు.శనివారం సాయంత్రం ఆయన గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, స్థానిక కూటమి నాయకులతో కలిసి హౌసింగ్ బోర్డ్ వద్ద ఏర్పాటుచేసిన సరస్ మేళాను సందర్శించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన వివిధ రకాల ఉత్పత్తుల్ని పరిశీలించిన ఆయన.. వాటి తయారీ, నాణ్యత, ధరల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్నాక్స్ తిని, టీ తాగారు. బయటకు వచ్చిన అనంతరం విలేకరులతో మాట్లాడారు.

**12 లక్షల మంది సందర్శించారు..**

వివిధ రాష్ట్రాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలు... నాణ్యమైన తమ ఉత్పత్తుల్ని తక్కువ ధరకే సరస్ మేళాలో అందుబాటులో ఉంచారని ప్రత్తిపాటి చెప్పారు. పేద, మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో వివిధ రకాల ఉత్పత్తులు దాదాపు 500 స్టాళ్లలో ఏర్పాటు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల డ్వాక్రా, మెప్మా మహిళల పనితీరు, ఉత్పత్తుల గురించి ఈ రాష్ట్రంలోని వారు తెలుసుకోవడం.. ఇక్కడి ఉత్పత్తులపై వారు అవగాహన పెంచుకోవడం వల్ల స్వయం సహాయక సంఘాల వ్యవస్థ మరింత బలోపేతమవుతుందన్నారు. తొలిరోజు నుంచి ఇప్పటివరకు సరస్ మేళాను 12 లక్షల మంది సందర్శించినట్టు నిర్వాహకులు చెప్పారని ప్రత్తిపాటి తెలిపారు. స్వయం సహాయక సంఘాలను నెలకొల్పిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని, ఆయన మానసపుత్రికలైన డ్వాక్రా, మెప్మా సంఘాలు జాతీయస్థాయిలో పేరుప్రతిష్టలు పొందడం నిజంగా గర్వించాల్సిన విషయమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఆదివారంతో సదస్సు ముగుస్తున్నందున ఇప్పటివరకు చూడని మహిళలుంటే తప్పకుండా మేళాకు హాజరు కావాలని ప్రత్తిపాటి సూచించారు. సరస్ మేళాను సందర్శించిన ప్రత్తిపాటి వెంట.. టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన పల్నాడు పల్లెల్లో నెత్తుటి ఏర్లు పారించింది జగన్ కాదా...? : ప్రత్తిపాటి

హత్యా రాజకీయాలకు పుట్టిల్లు వైసీపీ.. ఆద్యుడు జగన్

హత్యా రాజకీయాలు...కుల వైషమ్యాలు.. మత విద్వేషాలు వైసీపీ రాజకీయ సిద్ధాంతాల్లో ప్రధాన అధ్యాయాలని ప్రజలకు బాగా తెలుసు

ఆత్మకూరు దళిత కుటుంబాలపై సాగించిన దమనకాండను జగన్ మర్చిపోయాడా

రెండు కుటుంబాల మధ్య జరిగిన హత్యను ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం.. జగన్ రాజకీయ లబ్ధి కాదా...?

**చిలకలూరిపేట జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** ప్రశాంతమైన పల్నాడు జిల్లాను హత్యలు, దురాగతాలు, దోపిడీల కేంద్రంగా మార్చింది జగన్ కాదా? తన ప్రభుత్వంలో పల్నాడులో జరిగిన దారుణాలపై ముఖ్యమంత్రిగా ఏనాడైనా జగన్ స్పందించారా? టీడీపీ నేతలు బొండా ఉమా, బుద్దా వెంకన్నలపై హత్యాయత్నం జరిగినప్పుడు జగన్ కు ప్రజాస్వామ్యం శాంతిభద్రతలు గుర్తురాలేదా? హత్యా రాజకీయాలకు పుట్టిల్లు వైసీపీ.. ఆద్యుడు జగన్మోహన్ రెడ్డి. ప్రశాంతమైన పల్నాడు పల్లెల్లో నెత్తుటి ఏర్లు పారించింది వైసీపీ ప్రభుత్వం కాదా? ఆత్మకూరు దళిత కుటుంబాలపై తన పార్టీ నాయకులు సాగించిన దమనకాండను జగన్ మర్చిపోయారా? చంద్రబాబు తలపెట్టిన ఛలో ఆత్మకూరు పర్యటనకు వెళ్లకుండా నాడు ఆయన ఇంటి గేట్లకు తాళ్లు కట్టి మరీ ఎందుకు అడ్డుకోవడం ఏ విధమైన ప్రజాస్వామ్యమో జగన్ సమాధానం చెప్పాలి. తోట చంద్రయ్యను నడిరోడ్డుపై గొంతుకోసినప్పుడు జగన్ కు ప్రజాస్వామ్యం స్ఫురించలేదా? ఎన్నికల వేళ తన పార్టీ ఎమ్మెల్యే ఈవీఎమ్ లు పగలగొట్టి, టీడీపీ ఏజెంట్ పై వీరంగం వేసినప్పుడు జగన్ కు శాంతిభద్రతలు, ప్రజల యోగక్షేమాలు కనిపించలేదా? అధికారంలో ఉన్నప్పుడు నియంత్రత్వం.. ఫ్యాక్షనిజాన్ని అమితంగా ఆదరించి, ప్రజాస్వామ్యానికి... రాజ్యాంగ విలువలకు పాతరేసే జగన్ కు.. నేడు ప్రజలు ఛీ కొట్టాక అవి గుర్తుకురావడం విడ్డూరంగా ఉంది.



**అధికారం కోసమ అమాయకుల్ని బలిచేయడం...**

రెండు కుటుంబాల మధ్య జరిగిన హత్యను ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు అంటగట్టే జగన్ కుటిల రాజకీయాల్ని ప్రజలు ఎట్టిపరిస్థితుల్లోనూ స్వాగతించరు. వైసీపీ నేతలు శవరాజకీయాల కోసమే బయటకు వస్తారని ఇప్పటికే ప్రజలకు అర్థమైంది. కులాల కుంపట్లు, మత విద్వేషాలు వైసీపీ రాజకీయ సిద్ధాంతాల్లో ప్రధాన అధ్యాయం అని కూడా వారికి తెలిసొచ్చింది. అధికారమే లక్ష్యంగా అమాయకుల్ని బలిచేయడం జగన్ అనాదినుంచి సాగిస్తున్న రాజకీయ ఎత్తుగడే. తన హయాంలో దురుద్దేశం..ఆధిపత్యం..అక్కసుతో పల్నాడులో జరిగిన రాజకీయ హత్యలకు ముమ్మాటికీ జగనే బాధ్యుడు. ఆనాడు తన దుర్మార్గ పాలనతో సర్వం కోల్పోయి రోడ్డునపడిన కుటుంబాలకు ముందు ఆయన బహిరంగ క్షమాపణలు చెప్పాలి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# పట్టపగలే దొంగల హల్చల్












**డోన్ ప్రతినిధి, గణేష్, జనవరీ 17 (అఖండభూమి న్యూస్ ):** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని శివారులో ఉన్న శ్రీశ్రీశ్రీ వంక అమరలింగేశ్వర స్వామి ఆలయంలో చోరీకి పాల్పడ్డ గుర్తు తెలియని దొంగలు.ఆలయ తాళాలు పగలగొట్టి గుడిలో దొంగతనానికి పాల్పడ్డారు. దేవాలయం నందు 30000 రూపాయలు విలువ గల ఒక గంట, ఆమ్లిఫైర్, డెక్, మైక్, రెండు కంచు బకెట్లు, మూడు కంచు చెంబులు, ఒక హారతి పలక, ప్రసాదం ప్లేటు గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారని ఆలయ సేవకుడు పరమేష్ తెలియజేశారు... ఆలయ పూజారి శంకర్ స్వామి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు.. పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు...పోలీసులు కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.


# వేణుగోపాలస్వామి ఆలయ పునరుద్ధారణ పనులు కోసం 80 లక్షల రూపాయలు మంజూరు......



**డోన్ ప్రతినిధి, గణేష్ జనవరి 17 (అఖండభూమి న్యూస్ ):** ప్యాపిలి మండలంలోని బురుగుల గ్రామంలో కొలువైన శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం పునరుద్ధరణ పనుల కోసం ప్రభుత్వం అక్షరాలా రూ.80 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఈ నిధుల ద్వారా ఆలయానికి అవసరమైన మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నారు.ఈ ముఖ్యమైన నిధుల మంజూరుకు గాను డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి గారి కృషిని గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఈ రోజు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గారిని కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం పునరుద్ధరణతో గ్రామ ఆధ్యాత్మిక వాతావరణం మరింత ఉత్సాహవంతంగా మారడంతో పాటు, భక్తుల సంఖ్య కూడా పెరుగుతుందని, తద్వారా గ్రామ అభివృద్ధికి తోడ్పడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు...

# అఖండ భూమి దినపత్రిక ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెచప్పుడు

రాష్ట్ర రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్



**(రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్ సిహెచ్. రాంబాబు: జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** నేటి ఆధునిక ప్రపంచంలో వార్త దినపత్రికలు సమాజం లో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని రాష్ట్ర రెవిన్యూ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని తూర్పు పాలెం లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అఖండ భూమి వార్త దినపత్రిక కేలండర్ను ఆవిష్కరించారు. సమాజంలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయడంలో నేటి పత్రికలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయన్నారు. పత్రికలకు ప్రభుత్వం కూడా తగిన ప్రోత్సాహాలను అందిస్తుందని పత్రికలు ప్రభుత్వం యొక్క పథకాలను ప్రజలకు తెలియపరిచి చైతన్యపరిచి సమాజం తగిన విధంగా దోహదపడాలని ఆయన అన్నారు. మరియు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అఖండ భూమి రిపోర్టర్ చోడగుడి రాంబాబు, మాజీ జెడ్పిటిసి పిట్టు శ్రీనివాసరెడ్డి, పలువురు పాల్గొన్నారు.

# ఈ నెల 28వ తేదీన మాదిగల మహాసభను విజయవంతం చేయాలి

మార్కాపురం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మండాది పీటర్ మాదిగ



**యర్రగొండపాలెం జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** మాదిగలు తమ హక్కులు,సమస్యలపై పోరాడాలని మార్కాపురం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మండాది పీటర్ మాదిగ అన్నారు. నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా కేంద్రంలో ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న మాదిగల మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ త్రిపురాంతకం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు మండల అధికార ప్రతినిధి నాగరాజు మాదిగ అధ్యక్షతన శనివారం మండలంలోని అన్ని గ్రామాల మాదిగలతో సమాయత్త సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు పీటర్ మాదిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన జిల్లాలో మాదిగల ఉనికిని,శక్తిని చాటుకునేందుకు నిర్వహించే సభకు జిల్లా వ్యాప్తంగా మాదిగలు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.ఇటీవల మాదిగలపై అగ్రకులల ఆధిపత్యం,దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు.ఇటువంటి దాడులు జరుగుతున్న కానీ ప్రజాప్రతినిధులు నోరు మెదపడం లేదని అన్నారు.మాదిగలను రాజకీయాల కోసం ఓటర్లుగా వాడుకుంటున్నారే తప్ప వారికి అండగా ఉండటం లేదని అన్నారు.మాదిగలు గ్రామ స్థాయి నుండి విద్య,ఉద్యోగం వంటి అన్ని రంగాల్లో ఎదుగుతూ మన హక్కుల కోసం మనమే పోరాటాలు చేసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామ,మండల స్థాయి నుండి త్వరలో నూతన కమిటీలు ఏర్పాటు చేసి మాదిగ పల్లెల్లో చైతన్యం నింపే దిశగా పని చేస్తామని తెలిపారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు పీటర్ మాదిగను చాలవలు,పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజ్ కుమార్,సల్మాన్,అశోక్,ప్రసాద్, దావీదు,పల్లె వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

ఆదివారం 18-01-2026

## శ్రీశైల,దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు








**శ్రీశైలం జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా జి.డి. ఫణికుమార్ మరియు వారి బృందం. గూడూరు, కృష్ణా జిల్లా వారిచే వారిచే వేణుగానం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ వేణుగానం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, భో...శంభో, నమశ్శివాయతే, శంభో శంకరా తదితర గీతాలను వేణుగానం చేయనున్నారు. ఈ కార్యక్రమములో వయోలిన్ సహకారాన్ని పెరవలి నంద కుమార్ మృదంగ సహకారాన్ని జి. సురేష్‌బాబు అందించనున్నారు. అలాగే రెండవ కార్యక్రమములో భాగంగా ఎస్. నటరాజడాన్సుఅకాడమీ, కడప వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నా

## వృద్ధులకు చీరలు దుస్తులు పంపిణీ చేసిన సకురు గుర్రాజు



**ప్రత్తిపాడు జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు శారద వయోవృద్ధాశ్రమంలో వైసీపీ నియోజకవర్గ విభాగం అధ్యక్షుడు సకురు గుర్రాజు పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన వృద్దులకు ఏర్పాటు చేసిన చీరలు, దుస్తులు ను సకురు గుర్రాజు అందజేశారు. గుర్రాజు మాట్లాడుతూ సమాజం లో వృద్ధులు ను ఆదుకోని గౌరవించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వృద్ధాశ్రమం లో ఉన్న నిరుపేదలను తమ వంతు సహాయంగా ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమం లో న్యాయవాది లింగంపల్లి శివ,సకురు సూరాజ్ గుర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## చెముడులంక హైస్కూల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**ఆలమూరు, జనవరి 17(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చెముడులంక ఎస్ టి ఎస్ ఎన్ ఎమ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది.ఈ పాఠశాలలో 2013-14 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు కు టుంబ సమేతంగా 12 సంవత్సరాల తర్వాత కలుసుకుని మధుర స్మృతులు గుర్తుచేసుకుని ఆనందోత్సాహాలతో,ఆటపాటలతో గడిపారు.ఈ ఆత్మీయ కలయికలో పాఠశాలలోని అప్పటి సోషల్ స్టడీస్ మాస్టర్ పట్టాభి రామయ్య, ఎన్ఎస్ మాస్టర్ యేసు రాజు లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ కలయికలో అప్పటి పూర్వ విద్యార్థులు మొత్తం 36 మంది పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో తోట రాజు(చొప్పెల్ల), కర్రి నాగేష్(మడికి), మోటిపల్లి రాజబాబు(మడికి),ఎస్ సునీత, కే విజయ,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఠాపురంలోని ప్రముఖ శైవ శక్తి పీఠం కుక్కుటేశ్వర స్వామి శ్రీ పురుహుతికా దేవిని,దర్శించుకున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి







**పిఠాపురం శ్రీశైలం జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పిఠాపురంలోని ప్రముఖ శైవ, శక్తి పీఠం శ్రీ కుక్కుటేశ్వర స్వామి శ్రీ పురుహూతిక దేవి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికిన దేవస్థానం అధికారులు, ఆలయ వేద పండితులు.

## దేవనకొండలో శ్రీ వాల్మీకి మహర్షి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

వాల్మీకి బోధనలు నేటి సమాజానికి మార్గదర్శకం : ఆస్పరి శ్రీనివాసుల నాయుడు



**దేవనకొండ, జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ మండల కేంద్రంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వాల్మీకి సంఘం జాతీయ కార్యదర్శి ఆస్పరి శ్రీనివాసుల నాయుడు క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. శ్రీ వాల్మీకి మహర్షి సమాజానికి అందించిన ఆదర్శాలు, బోధనలు నేటి యువత తప్పక అనుసరించాల్సినవని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, ఆత్మగౌరవం, విద్యాభివృద్ధి లక్ష్యంగా వాల్మీకి సంఘం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వాల్మీకి సంఘం నాయకులు ఎర్రగోటి అంజి, వరిముక్కల నాగేశ్వరావు, బుర్రకుంట నాగమద్ది, మాజీ వైస్ సర్పంచ్ నాగరాజు, యర్రగోటి పర్శరాముడు, యర్రగోటి మల్లి తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వాల్మీకి సంఘం ద్వారా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# తొడలు కొట్టడం,మీసాల మెలెయడం నీ ఆరోగ్యానికి ప్రమాదం ఎరిక్షన్ బాబు

నీ అవినీతి చిట్టా బయట పెడతా ఇంచార్జ్ గారు.

వైపాలెం ఎమ్మెల్యే .తాటిపర్తి చంద్రశేఖర్.

**యర్రగొండపాలెం జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** అడుగంటి పోతున్న తెలుగు సంస్కృతికి తిరిగి పూర్వ వైభవం సంతరించుకునే విధంగా వైకాపా శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఏర్పాటుచేసిన ఈ సంవత్సర సంక్రాంతి సంబరాలు దేశ స్థాయిలో ఎర్రగొండపాలెం పేరు చరిత్రలో మారుమొగటానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలియజేశారు. శనివారం నాడు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఎడ్ల పందాలు ముగ్గుల పోటీలు జాతీయస్థాయిలో మారుమోగాయని, సంక్రాంతి అంటే ఎర్రగొండపాలెం ఎర్రగొండపాలెం అంటే సంక్రాంతి అనే విధంగా ఘనంగా జరిగాయని అన్నారు. నుండి ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలు ఇదే స్థాయిలో నిర్వహిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కానీ తెలుగుజాతి తలదించుకునేలా తెలుగు సంస్కృతి మంటగలిసేలా అశ్లీల నృత్యాలతో, కోడిపందాలతో, కాయ్ రాజా కాయ్ ఆటలతో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఏరిక్షన్ బాబు కార్యక్రమాలు నిర్వహించి అవహేళన పాలు అయ్యారని అన్నారు. వైకాపా నాయకులు నిబద్ధతతో క్రమశిక్షణతో కూడిన కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీలో కష్టపడే వారికి అవకాశాలు కల్పిస్తూ, పేదల అభివృద్ధికి పాటు పడుతున్నారని కానీ నియోజకవర్గం ఇంచార్జ వీటికి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుపడుతూ తన స్వలాభం కోసం కమిషన్లు వసూళ్లకు పాల్పడుతూ వైకాపా సర్పంచ్ల పై అధికార బల ప్రయోగం చేస్తూ పార్టీని భ్రష్టు పట్టిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు అనుమతులు రానివ్వకుండా ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తూ రాజకీయం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ పేరిట వెర్రి రాజ్యాంగం నడుపుతోందని ఇది కచ్చితంగా కూటమి ప్రభుత్వ పతనానికి పునాది అవుతుందని అన్నారు. నియోజకవర్గం లో ఇంచార్జ్ ఒంటెద్దు పోకడతో తెదేపా ఆదరణ కోల్పోయిందని, ఒక అసమర్థ నాయకుడిగా ప్రజలలో మిగిలిపోయారని అన్నారు. తమ కృషితో సాధించిన అభివృద్ధిని పేరుతో శంకుస్థాపనలు చేస్తూ తొడలు కొట్టడం మీసాలు మెలవేస్తూ ప్రజలలో నవ్వులు పాలు అవుతున్నారని అన్నారు.పద్ధతి మార్చుకోకుంటే నీ అవినీతి చిట్టా బయట పెడతా ఇన్చార్జి గారు: నియోజకవర్గంలో ఇప్పటికైనా ఇన్చార్జిగా నువ్వు చేసిన అవినీతిని బయటపెడతానని, ఎన్నో సంవత్సరాలు ఉద్యోగాలలో ఉన్న షిఫ్ట్ ఆపరేటర్లను కారణాలు లేకుండా తొలగించి ఆ కొలువులను 10 లక్షల చొప్పున అమ్ముకున్నది, నియోజకవర్గం లోని రియల్టర్లు ను బెదిరించి లక్షల కమిషన్ వసూలు చేసింది, పంచాయతీ నిధులను లక్షలు లక్షలు దోచుకున్నది ప్రతి ఒక్క లెక్క తన దగ్గర ఉందని త్వరలోనే మీ జాతకం బయట పెడతామని అన్నారు.సంక్రాంతి సంబరాలను క్యాబరేలతో అలరించిన టిడిపి ఇంచార్జ్: నియోజకవర్గ స్త్రీలు సిగ్గుపడే విధంగా పట్టణ రోడ్ల మధ్యలో అశ్లీల నృత్యాలతో, బూతు కార్యక్రమాలు నిర్వహించిన ఘనత ఇన్చార్జి ఏరిక్షన్ బాబుకే దక్కిందన్నారు.జరిగిన సంక్రాంతి సంబరాల నేపథ్యంలో పోలీసు వ్యవస్థ పూర్తిస్థాయిలో నియోజకవర్గ ఇన్చార్జి కే కొమ్ము కాసిందని, పూర్తిగా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిందని అన్నారు ఇప్పటికైనా ఇటువంటి కక్ష సాధింపు చర్యలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని, ఇదే ధోరణి కొనసాగితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీశైల దేవస్థానంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు, పూర్ణాహుతి









**శ్రీశైలం జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** మకరసంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకుని పంచాహ్నికదీక్షతో ఏడురోజులపాటు నిర్వహింపబడే సంక్రాంతిబ్రహ్మోత్సవాలలో ఆరవరోజైన ఈ రోజు శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించబడ్డాయి. తరువాత శ్రీస్వామివారి యాగశాలలో శ్రీచండీశ్వరస్వామివారికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం పూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం, మహదాశీర్వచనం జరిపించబడ్డాయి. పూర్ణాహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు, పలు సుగంధద్రవ్యాలు, నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను హోమగుండంలోకి ఆహుతిగా సమర్పించి యాగపూర్ణాహుతి కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది. అనంతరం వసంతోత్సవం జరిపించబడింది. అనంతరం జరిగిన వసంతోత్సవంలో ఆలయ అర్చకులు, వేదపండితులు వసంతాన్ని (పసుపు, సున్నం కలిపిన మంత్ర పూరిత జలం, సమంత్రకంగా భక్తులపై ప్రోక్షించారు. తరువాత జరిగిన అవబృథస్నానంలో చండీశ్వరస్వామికి ఆలయపుష్కరిణి వద్ద ఆగమ శాస్త్రోక్తంగా స్నపన కార్యక్రమం నిర్వహించబడింది. చివరగా త్రిశూలస్నాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు దేవకి వెంకటేశ్వర్లు, ప్రత్యేక ఆహ్వానితులు ఏ. శ్రీనివాసులు, ప్రధానార్చకులు స్థానాచార్యులు అధ్యాపక వేదపండితులు, అర్చకస్వాములు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### సదస్యం నాగవల్లి

సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో భాగంగానే సాయంత్రం స్వామిఅమ్మవార్ల నిత్యకల్యాణమండపంలో సదస్యం మరియు నాగవల్లి కార్యక్రమాలు జరిపించబడుతాయి. సదస్యం కార్యక్రమంలో వేదపండితులచే వేదస్వస్తి, నిర్వహించబడుతుంది. నాగవల్లి కార్యక్రమంలో సంక్రాంతి పర్వదినాన కల్యాణోత్సవం జరిపించబడిన అమ్మవారికి ఆగమశాస్త్రం సంప్రదాయం మేరకు మెట్టెలు, నల్లపూసలు సమర్పించబడుతాయి.

### ధ్వజావరోహణ

బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ రోజు సాయంకాలం ధ్వజావరోహణ కార్యక్రమం జరిపించబడుతుంది. ఈ ధ్వజావరోహణ కార్యక్రమంలో ఉత్సవాల మొదటిరోజున బ్రహ్మోత్సవ ప్రారంభ సూచకంగా ఆలయధ్వజస్తంభంపై ఆవిష్కరింపజేసిన ధ్వజపటం అవరోహణ చేయబడుతుంది. రేపటితో ముగియనున్న సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

## కొమ్మినేనికి టైమ్స్ ఆఫ్ ఇండియా పురస్కారం.. ప్రజలకే గర్వకారణం : ప్రత్తిపాటి



ప్రముఖ వైద్యులు కొమ్మినేని శంకర్ రావును ఘనంగా సన్మానించిన మాజీమంత్రి.

కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్ శంకర్ రావుని కలిసి అభినందించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, కూటమి నాయకులు

**చిలకలూరిపేట జనవరి 17( అఖండ భూమి న్యూస్):** కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వ్యవస్థాపకులు, మాకు అత్యంత ఆప్తులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కొమ్మినేని శంకర్ రావు గారికి టైమ్స్ ఆఫ్ ఇండియా గౌరవ పురస్కారం లభించడం నియోజకవర్గ, జిల్లా ప్రజలకు ఎంతో గర్వకారణమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం స్థానిక కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యులు కొమ్మినేని శంకర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రత్తిపాటి, ఆయన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడారు.

**ప్రజలు గర్వించే స్థాయిలో కొమ్మినేని మరిన్ని అవార్డులు, పురస్కారాలు పొందాలి**

వైద్యసేవల్లో కొమ్మినేని శంకర్ రావు అందించిన సేవలకు గుర్తుగా ప్రముఖ ఆంగ్ల దినపత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియా పురస్కారం అందజేయడంపై ఎంతో సంతోషంగా ఉందని, ఆ పురస్కారం రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా మాకు ఆప్తులైన శంకర్ రావు అందుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలు మెచ్చేలా వారికి నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్న కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, చిలకలూరిపేటలో నంబర్ -1 వైద్యశాలగా పేరు పొందిందన్నారు. ప్రజలందరి చేత మా డాక్టర్ అని పిలిపించుకునే గొప్ప వైద్యులుగా శంకర్ రావు పేరు ప్రఖ్యాతులు పొందారని, ఆయన భవిష్యత్ లో మరిన్ని జాతీయస్థాయి అవార్డులు సాధించి, ఇక్కడి ప్రజలందరూ గర్వించే స్థాయిలో నిలవాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మక్కెన నరసింహారావు, కంచర్ల శ్రీనివాసరావు, కోటేశ్వరరావు , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న గో సంరక్షణ పథకానికి భక్తుల విరాళం




**శ్రీశైలం జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న గో సంరక్షణ పథకానికి ఎస్ పాపారావు ,హైదరాబాద్ వారు విరాళం రూ.1,00,000/-లను అందజేశారు.ఈ మొత్తాన్నిసహాయ కార్యనిర్వహణాధికారి సి.హెచ్.శ్రీనివాసరెడ్డికి అందజేయడం జరిగింది. దాతకుతగురశీదు, ప్రసాదాలు,శేషవస్త్రంఅందజేయబడ్డాయి.

## సున్నిపెంట పెట్రోల్ బంక్ సమీపంలో స్పెషల్ డ్రైవ్

నిర్వహిస్తున్న సీఐ గంట సుబ్బారావు..!







**శ్రీశైలం జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంట లో ఆత్మకూర్ డి.ఎస్.పి ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకునేందుకు సున్నిపెంట సీఐ సుబ్బారావు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు హైదరాబాదు నుంచి శ్రీశైలంవచ్చే వారికి అవగాహన కల్పిస్తూ, సీట్ బెల్ట్డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి మొదలగు డాక్యుమెంట్ వెహికల్ లలో ఉంచుకోవాలని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని టూ వీలర్స్ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని అనేక రకాలుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాష్ట్రం దాటి శ్రీశైల దేవస్థానానికి దర్శనార్థం వస్తుఉండడంతో వాహ నాలలోప్రయాణం చేసే వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని ,ప్రమాదాలకు గురి అయ్యి ప్రయాణీకులు మృత్యువాత పడుతుండటంతో వాహనాలను తనిఖీల లో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో కలిసి ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సిఐ సుబ్బారావు తెలిపారు ,

అఖండ భూమి

ఆదివారం 18-01-2026

# ఆర్మూర్ మహిళా మున్సిపల్

-రిజర్వేషన్లతో ఖంగుతిన్న ఆశావహులు

-అయోమయ పరిస్థితి..

-ఆశావహుల ఆశలు గల్లంతు..

-వార్డులు మారనున్న ఆశావహులు..

-మూడోసారి కూడా జనరల్ మహిళా చైర్మనే..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపాలిటీ ఎన్నికల వార్డు రిజర్వేషన్ల ఉత్కంఠతకు తెరపడింది. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ ల, ఆల్ పార్టీస్ సమక్షంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డ్రా పద్ధతిలో వార్డుల వారీగా వచ్చిన రిజర్వేషన్లతో ఆశావహులు ఖంగుతిన్నారు. 2వ వార్డు ఎస్సీ జనరల్, 8వ వార్డు ఎస్సీ మహిళ, 4వ, 30వ వార్డులు ఎస్సీ జనరల్, 1వ, 6వ, 17వ, 20వ, 27వ, 28 వార్డులు బీసీ మహిళ, 7వ, 10వ, 14వ, 18, 23వ, 24వ, 25వ బీసీ జనరల్, 3వ, 5వ, 12వ, 16వ, 19వ, 21వ, 29వ, 33వ, 36వ వార్డులు జనరల్ మహిళ, 9వ, 11వ, 13వ, 15వ, 26వ, 31వ, 32వ, 34వ, 35వ వార్డులకు జనరల్ స్థానాలకు రిజర్వ్ అయ్యాయి. కొందరు ఆశావహులు అనుకున్న విధంగా రిజర్వేషన్లు రాకపోవడంతో అయోమయ పరిస్థితి నెలకొంది. ఆశావహులు ఇతర వార్డుల్లో పోటీ చేసే అవకాశం ఉంది. దీనికోసం ఆశావహులు ఇప్పటికే ప్రజా ప్రతినిధులతో పైరవీలు మొదలు పెట్టినట్లు తెలిసింది.

**ముచ్చటగా మూడోసారి మహిళా చైర్మనే**

ఆర్మూర్ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పాటయ్యాక బీసీ జనరల్ కు కేటాయించడంతో త్రివేణి గంగాధర్, కంచెట్టి గంగాధర్ లు చెరో రెండున్నర సంవత్సరాలు చైర్మన్ పదవిలో కొనసాగారు. 2014 లో ఓసి మహిళకు కేటాయించగా స్వాతి సింగ్ బబ్లు చైర్పర్సన్ గా ఎన్నికయ్యారు. 2019 లో బీసీ మహిళకు కేటాయించగా పండిత్ వినీత పవన్ నాలుగు సంవత్సరాలు చైర్ పర్సన్ గా కొనసాగి మధ్యలో పాలకవర్గం సభ్యులు అవిశ్వాసం పెట్టి వన్నెల దేవి లావణ్య శ్రీనివాస్ ను చైర్ పర్సన్ గా ఎన్నుకోవడంతో సంవత్సర కాలం పాటు చైర్పర్సన్ గా కొనసాగారు. మళ్లీ జనరల్ మహిళ కు కేటాయించడంతో ఆర్మూర్ మహిళ మున్సిపల్ గా మారింది. చైర్మన్గా చేయాలనే ఆశావహులకు నిరాషే మిగిలింది.

# పాలమూరు జిల్లాకు విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి ఘన స్వాగతం

రూ.400 కోట్లతో చిట్టి బోయిన్పల్లి వద్ద ట్రిబుల్ ఐటీకి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

జడ్చర్లకు ట్రిబుల్ ఐటీ కల సాకారం -- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

గ్రామీణ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక విద్యే లక్ష్యం

జైలు కాదూ ట్రిబుల్ ఐటీ కావాలన్న మా విజ్ఞప్తికి సీఎం స్పందన

మహబూబ్నగర్ జిల్లాలో విద్యా విప్లవానికి నాంది

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జడ్చర్లలో 91% ఉత్తీర్ణత

విద్య, వైద్య రంగాలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యత

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి -- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి












**జడ్చర్ల, జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** జడ్చర్ల సమీపంలోని చిట్టి బోయిన్పల్లి గ్రామం వద్ద దాదాపు రూ.400 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ట్రిబుల్ ఐటీ (×××) కళాశాల భవన నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నేడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక విద్య అందించడంలో ట్రిబుల్ ఐటీ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మహబూబ్నగర్ జిల్లాలో ట్రిబుల్ ఐటీ ఏర్పాటు కావడం ద్వారా వెనుకబడిన ప్రాంతాల యువతకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. 2008లో బాసరలో ట్రిబుల్ ఐటీ కళాశాలకు అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయగా, నేడు జడ్చర్ల సమీపంలోని చిట్టి బోయిన్పల్లి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో ట్రిబుల్ ఐటీ కళాశాలకు శంకుస్థాపన చేయడం చారిత్రక సందర్భమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నికల ముందు తాను విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెడతానని ప్రజలకు హామీ ఇచ్చానని, అదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుండడం అభినందనీయమని అనిరుధ్ రెడ్డి తెలిపారు. గతంలో ఈ స్థలాన్ని జైలు నిర్మాణానికి ప్రతిపాదన వచ్చిన సమయంలో తాను, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలసి “జైలు వద్దు -- ట్రిబుల్ ఐటీ కావాలి” అని కోరగా, ఆ అభ్యర్థనకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నేడు ట్రిబుల్ ఐటీ కళాశాల శంకుస్థాపన జరగడం ఆనందకరమని అన్నారు. అలాగే బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి దగ్గర 200 కోట్లతో యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం అవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 22 రకాల విద్యా సామగ్రి అందజేస్తూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తోందని తెలిపారు. 2021--22 సంవత్సరంలో జడ్చర్ల నియోజకవర్గంలో విద్యా ఫలితాలు కేవలం 50 శాతం మాత్రమే ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 91 శాతం ఉత్తీర్ణత సాధించడం ప్రభుత్వ విధానాల విజయానికి నిదర్శనమని ఎమ్మెల్యే వెల్లడించారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి, భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ ట్రిబుల్ ఐటీ పాఠశాలను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తేనే మున్సిపల్,కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలి





## బెల్లంపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యవర్గం డిమాండ్

**బెల్లంపల్లి జనవరి 17అఖండ భూమి న్యూస్):** రానున్న స్థానిక ఎన్నికలకు ముందు 42 శాతం బిసి రిజర్వేషన్ కోసం ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడంతో పాటు,రాష్ట్ర బందుకు కూడా పిలుపునిచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల గందరగోళం నుండి ప్రజలు పార్టీ కార్యకర్తల గందరగోళంలో ఉండగానే ఆదరబాదరగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించింది. రిజర్వేషన్ల అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడుతూ పలు పార్టీలు రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఉత్తర ప్రగల్ బాలు పలికి ఇప్పుడు దాటవేయడం ఏంటని బీసీ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఇంతే కాకుండా వార్డుల వారిగా రిజర్వేషన్లు ఖరారు చేయలేదు, మరొక ముఖ్యమైన విషయం ఓటర్ లిస్టులో ఎన్ని సవరణలు చేస్తున్నామని ఎలక్షన్ కమిషన్ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన చనిపోయిన వారి పేర్లు అడ్రస్ లేకుండా పోయిన వారు వారి పేర్లు ఇంకా ఓటర్ లిస్టులో దర్శనం ఇవ్వడం,ఎన్నికల కమిషన్ యొక్క చిత్తశుద్ధిలేని తనానికి నిదర్శనం. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే సమైక్యాంధ్ర రాష్ట్రంలో 33 శాతం రిజర్వేషన్లు ఖరారు చేసి అమలు చేసింది. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని గగ్గోలు పెడుతున్న కొన్ని పార్టీలు వారి చేతిలో ఉన్న ఆమోదం తెలపాల్సిన అవసరాన్ని నర్మగర్భంగా ఉంచుతూ తమ బాధ్యత ఏమీ లేదు అన్నట్టుగా బిసి సోదర సోదరీమణులను పక్కదారి పట్టించే బీసీల ఐక్యతను దెబ్బతీసే కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నాయి. ఈ పార్టీల అవకాశవాదాన్ని బీసీ సమాజం అర్థం చేసుకొని 42 శాతం రిజర్వేషన్ అధికారికంగా అమలు చేస్తేనే మున్సిపాలిటీ కార్పొరేషన్ల ఎన్నికలు నిర్వహించాలని బెల్లంపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యవర్గం డిమాండ్ చేస్తున్నది. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసిన తరువాతనే ఎన్నికలకు పోవాలని అప్పటివరకు ఎటువంటి ఎన్నికలు నిర్వహించరాదని బెల్లంపల్లి పట్టణతెలుగుదేశం పార్డి కార్య వర్గం డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. బీసీ సమాజమంతా 42 శాతం రిజర్వేషన్ల అమలు సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని బెల్లంపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యవర్గం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు టి.మనీ రమ్ సింగ్,ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి ఓ. జీవరత్నం,గద్దల నారాయణ,చింతల రమేష్,బెల్లంపల్లి మండల అధ్యక్షుడు రామ్ టెంకి హరిబాబు,గోమాస వెంకటేష్, గోమాత రాజ్యం,ఎస్.కె అజిగర్ పాషా, పుల్లూరి పోశం,ఆర్.గంగాధర్ గౌడ్, మాదాసి గోపాల్,మేకల రాజయ్య,బి. సత్యనారాయణ,గ్రైని తిరుపతి,రాము, ఎండి హసన్ తదితరులు పాల్గొన్నారు...

# అక్రమ ఇసుక దొంగలపై చర్యలు తీసుకొని పర్యావరణాన్ని కాపాడుకుందాం

**బూర్గంపహాడ్, జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సారపాక ప్రాంతంలో గోదావరి ఇసుక దోపిడీ పతాక స్థాయికి చేరింది. ఏజెన్సీ చట్టాలు, పర్యావరణ నిబంధనలు తుంగలో తొక్కుతూ కొందరు వ్యక్తులు చేస్తున్న ఈ అక్రమ ధందా వల్ల అటు ప్రకృతి సంపద,ఇటు ప్రజా జీవనం అతలాకుతలమవుతోంది. పత్రికలు,టీవీ మాధ్యమాలు ఈ దందాను సాక్ష్యాలతో సహా బయటపెట్టినప్పటికీ, సంబంధిత అధికారులు ‘నిమ్మకు నీరెత్తినట్లు’ వ్యవహరించడం వెనుక ఉన్న మతలబు ఏమిటని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**- ?నియంత్రణ లేని దోపిడీ -- నిద్రలేని రాత్రులు**

?గత కొంతకాలంగా సారపాక గోదావరి తీరం నుండి యధేచ్చగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. పగలు,రాత్రి అనే తేడా లేకుండా వందలాది వాహనాలు గ్రామం గుండా తిరుగుతుండటంతో శబ్ద కాలుష్యం పెరిగి ప్రజలు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో,గ్రామంలోని యువత మరియు ప్రజలే స్వయంగా రంగంలోకి దిగి పోలీస్, రెవెన్యూ పాత్రలు పోషించాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రజల్లో కట్టలు తెగిన చైతన్యం ఇప్పుడు “ఇసుక దొంగల భరతం పడతాం”అనే హెచ్చరికగా మారుతోంది.

**- ?జాతీయ రహదారి ఆక్రమణ -- వ్యవస్థీకృత నేరం**

?ఈ అక్రమ వ్యాపారం ఎంత బరితెగించిందంటే,గోదావరి బ్రిడ్జికి వెళ్లే మార్గంలో ఏకంగా “నేషనల్ హైవే” స్థలాన్నే ఆక్రమించి ఇసుక అడ్డాగా మార్చుకున్నారు. పెద్ద పెద్ద బండరాళ్లను సరిహద్దులుగా పెట్టి, అక్కడ తూనిక యంత్రాలు,ఏర్పాటు చేసి,కిలోలు, టన్నుల లెక్కన బహిరంగంగా అమ్మకాలు సాగిస్తున్నారు. భారీ యంత్రాల ద్వారా లోడ్ చేస్తూ, రోజుకు సుమారు రూ. 2 లక్షల అక్రమ సంపాదన లక్ష్యంగా ఈ వ్యాపారం సాగుతోంది. ఏజెన్సీ నిబంధనలను ఉల్లంఘిస్తూ సాగుతున్న ఈ దందా ద్వారా ఇప్పటికే కోట్ల రూపాయల ప్రజాధనం కొందరి జేబుల్లోకి చేరుతోంది.

**- ?గ్రామానికి ముంచుకొస్తున్న ముప్పు**

?కేవలం ఆర్థిక లాభమే కాకుండా,ఈ ఇసుక తవ్వకాలు సారపాక భౌగోళిక ఉనికికే ముప్పుగా మారాయి. ఇసుక తోడేళ్లు నది ఒడ్డున ఇష్టానుసారంగా గొయ్యిలు తవ్వడం వల్ల గోదావరి గట్టు బలహీనపడుతోంది. దీనివల్ల భవిష్యత్తులో గోదావరికి భారీ వరదలు వస్తే,ఆ వరద నీరు నేరుగా గ్రామంలోకి చొచ్చుకు వచ్చి సారపాక జలమయం అయ్యే ప్రమాదం ఉంది. కేవలం నలుగురు స్వార్థపరుల లాభం కోసం చూస్తే, రేపు ఊరంతా ఒక శ్మశానవాటికలా (వల్లకాడు) మారే ప్రమాదం ఉందని పర్యావరణవేత్తలు



హెచ్చరిస్తున్నారు.

**అధికారుల బాధ్యత**

?సారపాకను ఈ “ల్యాండ్ అండ్ సాండ్ మాఫియా” నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నా, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి ఈ అక్రమ కేంద్రాన్ని మూసివేయించాలి. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకున్నప్పుడే ప్రభుత్వ భూములకు,నదీ సంపదకు రక్షణ కలుగుతుంది. ప్రజలందరూ ఏకమై ఈ పోరాటాన్ని సాగించి మన గ్రామాన్ని కాపాడుకుందాం.

# శ్రీశైల దేవస్థానానికి వెండి వస్తువుల విరాళం





**శ్రీశైలం జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** యం. జ్యోతిర్మయి, హైదరాబాద్ వారు ఒక వెండి పళ్ళెం, రెండు వెండి గిన్నెలు మరియు ఒక వెండి దీపం దేవస్థానమునకు విరాళంగా సమర్పించారు. ఈ వెండి వస్తువుల బరువు 630 గ్రాములు, అమ్మవారి ఆలయప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో దాతలు వీటిని పర్యవేక్షకులు గంజి రవి, అమ్మవారి ఆలయం ఇన్స్పెక్టర్ కె.మల్లికార్జున, జూనియర్ అసిస్టెంట్ ఎం.సావిత్రికి అందజేశారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది.

# రక్తదాన శిబిరం విజయవంతం చేయండి



**క్రిష్ణగిరి జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో ఆదివారం నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు దామోదర్ నాయుడు మండల టిడిపి నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి ని పురస్కరించుకొని నిర్వహించే రక్తదాన శిబిరాన్ని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ రక్తదాన శిబిరం వద్ద తీసుకోవలసిన ఏర్పాట్లపై స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారితో పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆలంకొండ నబిసాహెబ్, టిడిపి సీనియర్ నాయకులు మద్రి శ్రీరాములు, మండల టిడిపి అధ్యక్షులు దామోదర్ నాయుడు లు సమావేశం నిర్వహించి చర్చించారు.

# లిల్లీపుట్ విజ్ఞాన విహారయాత్ర

-సందడి చేసిన లిల్లీపుట్ విద్యార్థులు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం 25 వ వార్డు యోగేశ్వర కాలనీలోని లిల్లీపుట్ పాఠశాల విద్యార్థులు శనివారం విజ్ఞాన విహార యాత్రకు వెళ్లారు. ఈ విజ్ఞాన యాత్రలో సారంగాపూర్ అర్బన్ పార్క్, గుత్ప బాలాజీ టెంపుల్ లను సందర్శించారు. చిన్నారులు ఆటపాటలతో సందడి చేసి, రకరకాల వంటకాలతో ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా గడిపి సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ ఇలాంటి యాత్రల వల్ల విద్యార్థుల్లో మానసిక ఉత్సాహం పెంపొందుతుందని, మానసికంగా ధైర్యాన్ని పొందుపరిచి చదువుల్లో అసక్తిని కనపరుస్తారన్నారు. తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం విద్యార్థులకు విజ్ఞాన విహార యాత్రకు తీసుకెళ్తున్నామన్నారు. ఈ విజ్ఞాన యాత్రలో ప్రిన్సిపాల్ దాసు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం పార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ తాహెర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజలకు అండగా నిలవడం, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయడం తీన్మార్ మల్లన్న ఆలోచనలకు ప్రతీక అని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సామల వెంకటేశం. జిల్లా రైతు విభాగ అధ్యక్షుడు సిగదపు సిద్ధన్న కార్యదర్శి జావేద్. ఎండీ ఫసియుద్దీన్ రవి తదితరులు పాల్గొన్నారు

# బిజెపి నాయకుల సంబరాలు

-మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం..

-ఎమ్మెల్యే పైడికి మిఠాయిలు తినిపించిన బిజెపి నాయకులు..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘనవిజయం సాధించినందుకు శనివారం ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తాలో ఒకరినొకరు మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి మిఠాయి తినిపించే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైడి మాట్లాడుతూ మోడీజీ నాయకత్వంలో మహారాష్ట్ర ప్రజలు మరోసారి బిజెపికి పట్టం కట్టారని అన్నారు. అదే స్ఫూర్తితో ఆర్మూర్ పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి బిజెపి జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు అందజేసి, పట్టణానికి అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సంబరాల్లో బిజెపి జిల్లా కార్యదర్శి పోల్కం వేణు, కలికోట గంగాధర్, ఖాన్దేశ్ ప్రశాంత్, సాయి, సుంకరి రంగన్న, రాజేశ్వర్, కలిగోట ప్రశాంత్, ఉదయ గౌడ్, యుగేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామారెడ్డి , ఎల్లారెడ్డి, బిచ్కుంద , బాన్సువాడ మున్సిపాలిటీ, వార్డుల రిజర్వేషన్లు ఖరారు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.. కామారెడ్డి జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకత తో రిజర్వేషన్ ప్రక్రియను చేపట్టినట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు , సంబంధిత అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ పూర్తయినట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు,మార్గదర్శకాలకు అనుగుణంగా ఖరారు చేయబడ్డాయి. లాటరీ ద్వారా ఖరారైన రిజర్వేషన్ల పూర్తి వివరాలను ప్రభుత్వం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కి నివేదించనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు విక్టర్, మధుమొహాన్, సంబంధిత మున్సిపల్ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 23 ఏళ్లకే జడ్జిగా ఎంపికైన గిరిజన యువతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** తమిళనాడు రాష్ట్ర చరిత్రలో ఓ గిరిజన యువతి తొలిసారి సివిల్ జడ్జిగా ఎంపికయ్యింది. సివిల్ జడ్జిగా ఎంపికైన 23 ఏళ్ల శ్రీపతిని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అభినందించారు.తన లక్ష్యాన్ని చేరుకోవడంలో శ్రీపతి అనేక ఆటంకాలను ఎదుర్కొన్నారు. పరీక్షకు రెండు రోజుల ముందే ఓ బిడ్డకు జన్మనిచ్చిన ఆమె వైద్యులు ప్రమాదమని వారించినా ధైర్యం చేసింది.రెండు రోజుల పసికందుతో తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన సివిల్ జడ్జ్ పరీక్ష రాసిన శ్రీపతి ఉద్యోగానికి ఎంపికై చరిత్ర సృష్టించింది.

# చండూరు మున్సిపల్ రిజర్వేషన్లు ఖరారు...!




**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మున్సిపాలిటీ జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలోని 10 వార్డుల రిజర్వేషన్లను అధికారులు శనివారం ప్రకటించారు. ఎస్టీ జనరల్కు 5వ వార్డు, ఎస్సీ జనరల్కు 2వ వార్డు కేటాయించారు. బీసీలకు 6, 10 (జనరల్), 9 (మహిళా) వార్డులు దక్కాయి. జనరల్ మహిళలకు 3, 4, 7 వార్డులు కేటాయించగా, 1, 8 వార్డులు అర్రిజర్వ్డ ఉన్నాయి. రిజర్వేషన్ల ప్రకటనతో అభ్యర్థుల్లో ఎన్నికల ఉత్కంఠ మొదలైంది..

# ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు







**మహబూబ్ నగర్. జనవరి 17. (అఖండ భూమి న్యూస్) :** మహబూబ్ నగర్ జిల్లా చిట్టబోయిన పల్లి సమీపంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న ఐఐఐటి కళాశాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఇట్టి కార్యక్రమానికి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను గౌరవ నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించిన వేదిక, భద్రత, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై వివరాలు తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్చార్జి గోనెల శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్ డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న గొంగిడి...



**మోట కొండూరు జనవరి 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన వడ్డెబోయిన శ్రీనివాస్ దశదినకర్మ శనివారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి పాల్గొని శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు , గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసిన బీర్ల ఫౌండేషన్ చైర్మన్....



**ఆలేరు జనవరి 17.(అఖండభూమి న్యూస్):** ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత శనివారం నాడు జనగామ జిల్లాలోని కొడవటూరు (సిద్ధుల గుట్ట) శివాలయం, సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్న ఆలయం, కొండపోచమ్మ ఆలయం, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజన్న ఆలయం, కొండ గట్టు అంజన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలేరు ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం దైవ ఆశీస్సులు కోరినట్లు తెలిపారు. ఆలయ సంప్రదాయాలను గౌరవిస్తూ పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు....

# డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ



**మహబూబ్నగర్. జనవరి 17. (అఖండ భూమి న్యూస్ ) :** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మరియు చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఉూూూ) కార్యదర్శి డి ఇందిరా మరియు ఎస్ ఎన్ టి మమతా రెడ్డి టిఆర్ఎస్ జెసి జె శనివారం మహబూబ్ నగర్ జిల్లా లోని టచ్ హోమ్ ను, సన్నిధి చిల్డ్రన్ హోమ్ లను సందర్శించి అక్కడి సదుపాయాలను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. టచ్ హోమ్ లో బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టం వంటి చట్టాలపై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, పోక్సో చట్టం ద్వారా పిల్లలకు లభించే చట్టపరమైన రక్షణలు గురించి వివరించారు. లీగల్ సర్వీసెస్ యాక్ట్, వాటి ప్రయోజనాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టచ్ హోం నిర్వాహకులు, సిబ్బంది, రాంచంద్రయ్య గౌడ్ , పి ఎల్ వి జగపతి రావు మెంబెర్ పాల్గొన్నారు.

# మల్లేశం అప్ప ప్రజాస్వామిక విధానాలను విడనాడాలి

**ఆలేరు జనవరి 17. (అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సభ బాలాపూర్ కురుమ సంఘం అధ్యక్షులు మున్సురాబాద్ భూములపై పలువురు అడిగిన పలు ప్రశ్నలకు రాష్ట్ర అధ్యక్షులు యజ్ఞ మల్లేశం సభ మర్యాదలను విస్మరించి, సభ్యులను బహిరంగంగా అవమానించిన తీరును ప్రతి ఒక్కరు ఖండించాలని కురుమ సంఘం రాష్ట్ర నాయకులు గురునాథ్ పిలుపునిచ్చారు. శనివారం నాడు అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ సంఘంలోని పలు విషయాలపై సభ్యులు కలిగే ప్రశ్నలకు సూటిగా తన సమాధానం చెప్పకుండా వారిపై విరుచుకు పడడం మల్లేశంకు అలవాటుగా మారిందని ఆరోపించారు. మల్లేశం అసలు స్వరూపాన్ని కురుమ సంఘం సభ్యులు తెలుసుకోవాలని కోరారు. మల్లేశం అవినీతి బాగోతం త్వరలోనే బయట పెడతానని స్పష్టం చేశారు....

# మరుపురాని రోజు పాలమూరు భవిష్యత్తుకు అద్భుతమైన ఘట్టం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి







**మహబూబ్ నగర్. జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** ఇది మరుపురాని రోజు. మనం ఎందుకోసం పోరాడామో తెలంగాణను ఎందుకు సాధించుకున్నామో, అందుకు అనుగుణంగా తెలంగాణ ఆవిర్భావం తర్వాత మన పాలమూరు జిల్లాకు అనుకున్న స్థాయిలో అభివృద్ధి ఫలాలు అందలేదన్నది వాస్తవం అని మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంవిఎస్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో జరిగిన ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలమూరు జిల్లా సహజ వనరులు లేని ప్రాంతమని, నదులు, అడవులు, ఖనిజ సంపద లేవని తెలిపారు. భగవంతుడు మనకు ఇచ్చిన ఏకైక వరప్రసాదం సరస్వతి కటాక్షం (విద్య) మరియు కృష్ణానది నీళ్లు మాత్రమేనని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణానది నీళ్లను ఆంధ్రప్రదేశ్కు తాకట్టు పెట్టి, మన పాలమూరు రైతులకు ద్రోహం చేశారని, ప్రాజెక్టులు కట్టకుండా మోసం చేశారని, విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఒకలా, ఏర్పడిన తర్వాత మరోలా మనలను నిర్లక్ష్యం చేసిన గత బీఆర్ఎస్ పాలకులు పాలమూరును వెనక్కి నెట్టే ప్రయత్నం చేశారని, కానీ, ఈ పరిస్థితిని మార్చాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చారని ఈ సందర్భంగా స్పష్టంగా చేశారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని చెప్పారు. గత పాలకులు తడి గుడ్డలతో గొంతులు కోసినట్టుగా, మనలను అతలపాతాళంలోకి నెట్టే ప్రయత్నం చేశారన్న విషయాన్ని సీఎం అసెంబ్లీ సాక్షిగా నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు అర్థమయ్యేలా వివరించారని చెప్పారు. అందుకే పాలమూరు జిల్లా ఎప్పటికీ ముఖ్యమంత్రి కి రుణపడి ఉంటుందన్నారు. గత పదేళ్ల కాలంలో పాలమూరుకు ఒక కాలేజీ లేదు, ఒక విశ్వవిద్యాలయం లేదు, పేరు చెప్పుకునే ఒక్క ఉన్నత విద్యాసంస్థ కూడా రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు మేధావుల ఆకాంక్ష ట్రిపుల్ ఐటీ. ఆ కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి అని, వలసలు పోతున్న ప్రజలనే కాదు, కనుమరుగవుతున్న విద్యను కూడా పాలమూరు గడపలోకి తీసుకువచ్చిన నాయకుడు రేవంత్ రెడ్డి అని ఆయన స్పష్టం చేశారు. పాలమూరు కు ట్రిపుల్ ఐటీ కోసం అడిగిన వెంటనే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా అనుమతి ఇవ్వడమే కాకుండా, భూమిపూజకు తానే వస్తానని హామీ ఇవ్వడం ఆయనకు పాలమూరు పైన ఉన్న మమకారానికి నిదర్శనం అని అన్నారు. ఇది కచ్చితంగా భగవంతుడి నిర్ణయమే, ఆ భగవంతుడు పంపిన స్వరూపమే మన ముఖ్యమంత్రిఅని ఆయన చెప్పారు ఎన్నో ఏళ్లుగా అండర్గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడం మహబూబ్నగర్కు శాపంగా మారిందని. దానికి పరిష్కారంగా రూ.603 కోట్లతో అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులకు, 220 కోట్లతో శాశ్వత తాగునీరు పరిష్కారం కోసం, అలాగే 200 కోట్లతోనూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి, 40 కోట్లతో నర్సింగ్ కళాశాల నిర్మాణానికి, 20 కోట్లతో ఎంవిఎస్ డిగ్రీ కళాశాల నిర్మాణానికి ఈ రోజు శంకుస్థాపన చేయడం సంతోషదాయకం అని అన్నారు. ఉమ్మడి జిల్లా ఆత్మ మహబూబ్నగర్ కార్పొరేషన్, ఆ ఆత్మను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు. గత పాలకులు మహబూబ్నగర్ గొప్పతనాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తే, ఇప్పుడు ముఖ్యమంత్రి ప్రపంచానికి పాలమూరు గొప్పతనాన్ని చాటాలనే దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. హైదరాబాద్, వరంగల్ తర్వాత మహబూబ్నగర్ను మహానగరంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని ఆయన చెప్పారు. ఎంబీఎస్ డిగ్రీ కళాశాల స్థాపించి 60 ఏండ్లు, మహబూబ్నగర్ మున్సిపాలిటీగా 75 ఏళ్లు పూర్తి చేసుకున్న ఈ తరుణంలో రూ.1400 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం మహబూబ్నగర్ చేసుకున్న భాగ్యమని, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధే లక్ష్యంగా గత రెండేళ్లలో ప్రభుత్వం పనిచేసిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి జిల్లా అభివృద్ధిపై చర్చించడం అరుదైన, చారిత్రాత్మక సందర్భంగా ఆయన అభివర్ణించారు. రాజకీయాలు కాదు, అభివృద్ధియే లక్ష్యంగా ఒక తల్లి బిడ్డలుగా, ఒక కుటుంబ సభ్యులుగా పనిచేస్తున్నామని, అది కేవలం మన పాలమూరు బిడ్డల వల్లనే సాధ్యం అని ఆయన స్పష్టం చేశారు. పాలమూరును ఇప్పటికే ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చిన ముఖ్యమంత్రి , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ సహకారంతో మెడికల్ హబ్ గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారని, అలాగే ఇంటర్ స్టేట్ టెర్మినల్ ఏర్పాటుకు చేస్తున్న కృషికి మనం కృతజ్ఞతలు తెలపాలని ఆయన కోరారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అద్భుతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి వెంట మనమంతా నడవాలని పిలుపునిచ్చారు . రైజింగ్ తెలంగాణ 2047 , అలాగే విజన్ పాలమూరు 2047 ముఖ్యమంత్రి గారి మనసులో స్పష్టంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు.

# పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్న మోడీ ప్రభుత్వం

## లేబర్ కోడ్లు, విబి జీ రాంజీ చట్టం, జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలి....

## సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల డిమాండ్....









**మోటకొండూర్ జనవరి 17. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలన చేస్తూ, పేదలు, కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలపై భారాలు మోపుతున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ, సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కార్యదర్శి కల్లూరి మల్లేశం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోలగాని జయరాములు లు అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మిక, కర్షక పోరుయాత్ర మోటకొండూర్ మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా వారికి అన్ని వర్గాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లు, వి బి జి రాంజీ చట్టం, జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణల బిల్లులను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి సంకీర్ణస్ ప్రభుత్వానికి సారధ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంట్లో తమకు బలం ఉందనే ఉద్దేశంతో ఏకపక్షంగా కార్మికులకు, కర్షకులకు, వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా లేబర్ కోడ్లు, విబిజీ రాంజీ చట్టం, జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లులను తీసుకువచ్చారని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పాలన చేస్తూ, కార్మికులకు, కర్షకులకు, వ్యవసాయ కార్మికుల వ్యతిరేకంగా పనిచేస్తూ, గతంలో వారికి ఉన్న హక్కులను, చట్టాలను కాలరాస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ప్రజలపై వారాలు మోపడం సమంజసం కాదని అన్నారు. కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను, జీవోల రూపంగా తీసుకువచ్చి అన్ని వర్గాల ప్రజల పొట్టలు కొడుతున్నారని ఈ సందర్భంగా వారు నరేంద్ర మోడీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలు, బిల్లులు అమల్లోకి వస్తే దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పరిశ్రమల కార్మికులకు రానున్న కాలంలో ప్రస్తుతం పొందుతున్న హక్కులు, సౌకర్యాలు లేకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. యాజమాన్యాలు తమ ఇష్టానుసారంగా కార్మికులతో పని చేయించుకుంటారని అన్నారు. కార్మికులపై యాజమాన్యాలు మరింత నిర్బంధం పెంచి, కట్టు బానిసలుగా చేస్తే ప్రమాదం ఉందని చెప్పారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసి, భవన నిర్మాణ కార్మికులకు ప్రస్తుతం పొందున హక్కులను సైతం హరించి వేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్తు ప్రైవేటీకరణ దేశవ్యాప్తంగా చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వ విధానాలు అమలు జరిగితే రైతాంగం చేసిన కష్టమంతా విద్యుత్ బిల్లులకే సరిపోతుందని అన్నారు. రైతాంగం అప్పుల పాలై గతంలో మాదిరిగా ఆత్మహత్యల పరంపర కొనసాగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయాన్ని వదిలి, పట్టణాలకు వలసలు వెళ్లి, రైతులు కూలీలుగా మారి పనులు చేసుకోవాల్సిన పరిస్థితులు దాపరిస్తాయని చెప్పారు. ఉపాధి హామీ చట్టాన్ని స్కీమ్ గా మార్చి నూటికి 60 శాతం నిధులు మాత్రమే కేంద్ర భరించేందుకు నూతన చట్టాన్ని రూపొందించి, రాష్ట్ర ప్రభుత్వాలపై 40 శాతం నిధుల భారం పడేందుకు దొడ్డిదారిన నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తూ, జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతుందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలు అమలు అయితే దేశంలో ఉపాధి హామీ పనులు నిలిచిపోయి, వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, కార్మికులు అన్ని వర్గాల పేద ప్రజల బతుకులు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విత్తన సవరణ చట్టం ద్వారా విత్తనాల ధరలు మరింత పెరగనున్నాయని జోష్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో విత్తన ఉత్పత్తి కేంద్రాలపై కేంద్రం పెత్తనం చేసేందుకు దొడ్డిదారిన విత్తన సవరణ చట్టాన్ని రూపొందించారని మండిపడ్డారు. విత్తనోత్పత్తిలో బహుళ జాతి కంపెనీల ప్రమేయం పెరగనున్నదని తెలిపారు. రైతాంగానికి కనీసం మద్దతు ధర పెంచేందుకు బిజెపి ప్రభుత్వానికి చేతులు రావడంలేదని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, సబ్బండ వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శిస్తూ జనవరి 19న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరసన సభలలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, పేదలు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిఐటియు జిల్లా నాయకులు కొల్లూరి ఆంజనేయులు, మండల నాయకులు వడ్డేబోయిన మహేందర్, గోసంగి పరమేశ్వర్, బోగారం వీరస్వామి, కొల్లూరి రమేష్, ఆడెపు ఇస్తారు, బి సర్వయ్య, రవి, ఎం అశోక్, ఏ చంద్రకళ, బి అరుణ, మైసయ్య, పెద్దులు, యాదమ్మ, ఎల్లమ్మ, విట్టల్, ఉపేంద్ర, చంద్రమ్మ, స్వరూప, లావణ్య, బిక్షపతి, అంజయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి నుండే హెల్త్ ఫిట్నెస్ ఉండాలి...!

చిన్నప్పటినుండి చదువుకు ఎంత ప్రాముఖ్యత ఇస్తామో క్రీడలకు కూడా అంతే ప్రాముఖ్యత ఇవ్వాలి

వేల కోట్ల రూపాయల ఆస్తులున్న ఆరోగ్యం లేకపోతే ఏమీ చేయలేం

ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు ఆడటం ఎంత ముఖ్యమో నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవడం, మద్యపానానికి డ్రగ్స్ కి దూరంగా ఉండడం కూడా అంతే ముఖ్యం

క్రీడలు ఆడాలంటూ యువతకు పిలుపు

మునుగోడు నియోజకవర్గంలో మద్యం నియంత్రణ కోసం నేను తీసుకున్న మద్యం షాపుల సమయపాలన నిర్ణయాన్ని సహకరించాలని యువతకు చేతులు జోడించి చెప్తున్నా

మద్యానికి డ్రగ్స్ కి బానిసైన యువత తల్లిదండ్రుల ఆవేదన అంతా ఇంతా కాదు

మద్యపానానికి డ్రగ్స్ కి బానిస కాకుండా సమాజాన్ని చైతన్యం చేయడంలో యువత కీలకపాత్ర పోషించాలి

క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవం లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**ప్రతినిధి కురుపాటి గణేష్ సంస్థాన్ నారాయణపురం జనవరి 17 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సంస్థాన్ నారాయణపూర్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ 5 మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు..మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,మొదటి బహుమతి గెలిచిన చిమిర్యాల టీం ఫైటర్స్ కి, రన్నరప్ గా నిలిచిన నారాయణపూర్ మండల కేంద్రంకి చెందిన బిజెఆర్ యూత్ టీం లతో పాటు ఈ టోర్నమెంట్ కి సహకరించిన ప్రతి ఒక్కరికి బహుమతులు అందచేసారు..చిన్ననాటి నుండే చదువుతోపాటు క్రీడలు ఆడడం కూడా అలవాటు చేసుకోవాలని.. ప్రస్తుత సమాజంలో నాణ్యమైన ఆహారం దొరకడం లేదని ఆ ఆహారం తినడం వల్ల అనారోగ్య ల బారిన పడుతూ తొందరగానే మృతి చెందుతున్నారని, అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలంటే ప్రతిరోజు వ్యాయామం క్రీడలు ఆడితే శారీరక ఆరోగ్యం మెరుగవుతుందని తద్వారా చాలా కాలం జీవించొచ్చు అని అన్నారు..వేల కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నా కూడా ఆరోగ్యంగా లేకపోతే దేనికి పనికిరామని, ఆరోగ్యంగా ఉండాలంటే ఒకవైపు వ్యాయామం క్రీడలాడుతూ నాణ్యమైన ఆహారం తీసుకుంటూ, మరోవైపు మద్యానికి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని కోరారు...మద్యానికి డ్రగ్స్ కు అలవాటైన యువత తల్లిదండ్రుల ఆవేదన అంతా ఇంత కాదని మద్యపానానికి డ్రగ్స్ కు బానిసలు కాకుండా సమాజాన్ని చైతన్య చేయడంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు..క్రీడలు ఆడాలని యువతకు పిలుపునిచ్చారు మునుగోడు నియోజకవర్గంలో మద్యాన్ని నియంత్రించడానికి మద్యం షాపుల సమయపాలనలో తీసుకొచ్చిన మార్పులకు అనుగుణంగా యువత సహకరించాలని చేతులు జోడించి చెబుతున్నానన్నారు..నారాయణపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ ఆడడానికి త్వరలోనే గ్రౌండ్ ఏర్పాటు చేయి స్తానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు స్థానిక మండల నాయకులు పాల్గొన్నారు...

